17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా

ఆదివారం | 17 డిశంబరు 2023 | పేజీలు 12


## జిల్లా ఎస్పీ అన్బురాజన్‌కు డిజిపి డిస్క్ అవార్డు

**– మంగళగిరిలో అవార్డును ప్రదానం చేసిన రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి**



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : ప్రతిష్టాత్మకమైన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డిస్క్ (డిజిపి డిస్క్ అవార్డు )అవార్డు జిల్లా ఎస్పీ కేకెఎన్ అన్బురాజన్ దక్కింది. రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి శనివారం మంగళగిరిలో ప్రదానం చేశారు. 2022 సంవత్సరంలో శాంతిభద్రతల పరిరక్షణ, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్, దిశ కేసుల్లో వేగంగా స్పందించి పరిష్కారం చూపడం, తదితర విభాగాలలో ఎస్పీ ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు గుర్తించి పతకం కూడా అందజేశారు. కన్విక్షన్ బేస్ పోలీసింగ్ విధానాన్ని ఎస్పీ అన్బురాజన్ సమర్ధవంతంగా నిర్వహించి కీలక కేసుల్లోని నిందితులకు 100 శాతం శిక్షలు పడేలా కృషి చేశారు.

### బుక్కరాయసముద్రంలో

## పర్యటించిన ఎమ్మెల్యే..



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పర్యటించారు. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ కాలనీ, ఏబీబర్ధన్ కాలనీ, రామిరెడ్డి కాలనీ, ఎల్బీ కాలనీలలో అధికారులతో కలసి పర్యటించారు. చాకలి ఐలమ్మ, ఏబీబర్ధన్ కాలనీలలో హెచ్.ఎల్.సి కెనాల్ ప్రక్కన ఎన్నో సంవత్సరాలుగా నివాసముంటున్న ఇళ్లను పరిశీలించారు. వారికి ఇళ్ల పట్టాలు అందించే విధంగా ప్రణాళికలు తయారు చేసి

మిగతా 2లో

### రాజకీయ వికృత క్రీడలు

## అర్బన్ బ్యాంకుపై ప్రయోగించకండి

**– చైర్మన్ జేయల్ మురళీధర్..**




**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** ఎంతో ఘన చరిత్ర, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్న అనంత అర్బన్ బ్యాంక్ పై రాజకీయ వికృత క్రీడలు ప్రయోగించవద్దని ఆ బ్యాంక్ చైర్మన్ జే యల్ మురళీధర్, పాలకవర్గ డైరెక్టర్లు పేర్కొన్నారు. శనివారం బ్యాంకు కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో బ్యాంక్ యొక్క పరువు ప్రతిష్టను దిగదార్చుడానికి కొద్ది మంది వ్యక్తులు , ఎన్నికలు జరగక పాలకవర్గం లేని సమయము లో ఇచ్చిన ఇంటిపై ఇచ్చిన రుణాలను (30 జనవరి 2022) ప్రస్తుత బ్యాంకు పాలకవర్గం పై నిందారోపణలు చేస్తూ అబాండాలు వేయడం వేయడం వారికి తగదని హెచ్చరించారు. మీకు ఏవైనా వ్యక్తిగత రాజకీయ కక్షలు ఉంటే జేఎల్ మురళిపై చేయండి కానీ, పేద బడుగు బలహీనవర్గాల , దళితులకు, రిటైర్డ్ ఉద్యోగులు మరియు చిన్న చిన్న వ్యాపారులకు ఉపయోగపడే సామాన్యుల బ్యాంకు అయినా ఈ బ్యాంకు పై మీ రాజకీయాలు మానుకోవాలని ఆయన తెలిపారు. వ్యక్తిగతంగా నన్ను రాజకీయంగా ఎదుర్కోవాలి గాని బ్యాంకు పై ఇలాంటి అబండాలు అబూత కల్పనలు చేసి డిపాజిట్ ధారుల, ఖాతాదారులలో భయాందోళన సృష్టించడం ఎవరి చేత కాదని ఖాతాదారుల నమ్మకమే మా బలమని ఆయన తెలిపారు. ఇక వివరాల్లోకి వస్తే పాలకవర్గం లేని సమయంలో అనగా అప్పటి బ్యాంకు పర్సన్ ఇంచార్జ్ గా ప్రభాకర్ రెడ్డి గారి కాలంలో రుణాల మంజూరు విషయంలో అప్పటి రామ్ నగర్ బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్ రుణాల విషయంలో చేసిన పొరపాటును ప్రస్తుత బ్రాంచ్ మేనేజర్ మంజునాథ్ గుర్తించి పాలకవర్గానికి గత నెల ఒక నివేదికను ఇవ్వడం జరిగింది ఆ నివేదిక ఆధారంగా ఒక ఎంక్వయిరీ కమిటీని నియమించి దర్యాప్తు చేపడుతున్నాం అంతలోనే ఇలా బ్యాంకు పై బురద చల్లే విధంగా సోషల్ మీడియాలో వివిధ సామాజిక మాధ్యమాల్లో ప్రచురించడం తప్పని ఇది బ్యాంకు ఖాతాదారుల మనోభావాలను వారి నమ్మకానికి బీటలు వేసే విధంగా ప్రవర్తించడం తప్పని తెలుపుతూ ఈ తప్పు ప్రస్తుత పాలకవర్గం గుర్తించి ,దానిపై ఉద్యోగుల కమిటీ వేశామని, వారు ఇచ్చే నివేదిక ప్రకారం ఉద్యోగిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. 2022 జనవరి 30వ తారీఖున

మిగతా 2లో

### వైభవంగా

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి పల్లకి సేవ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహొబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకీ సేవ బాజా భజంత్రీల నడుమ భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు. స్వామివారి మూలమూర్తికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహా స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి పల్లకిలో కొలువు తీర్చారు. తదుపరి సతీ సమేత స్వామి వారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపారు. తదనంతరం ఉత్సవమూర్తులను మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. నరసింహ స్వామికి ప్రాకారోత్సవం నిర్వహించి ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖ మండపం వద్ద కొలువు తీర్చారు. మధ్యాహ్నం స్వామివారి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర సమస్త భక్తజనం పాల్గొన్నారు.



శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి ప్రాకారోత్సవం

**– ఏళ్ల తరబడి సాగుచేస్తున్నా అర్హులకు అందని పట్టాలు..**

**– రెవిన్యూ అధికారుల తీరుతో లబోదిబోమంటున్న బాధితులు**

### డబ్బులిస్తే సాగులో లేకున్నా

## అసైన్‌మెంట్ పట్టాలు.!!

అనంతపురం, మేజర్ న్యూస్ : రెవిన్యూ అధికారులకు డబ్బు లిస్తే సాగులో లేకున్నా అసైన్‌మెంట్ పట్టాలు మంజూరు చేస్తారు. డబ్బులు ఇవ్వకపోతే ఏళ్ల తరబడి భూమి సాగు చేసుకుంటున్నా అన్ని అర్హతలున్నా పట్టాలు ఇవ్వడంలో ఇబ్బందులు గురిచేస్తున్నారని గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలలోని కత్రిమల, దేవరలపల్లి, వంకరాజు కాల్వ, జి.కొట్టాల గ్రామాల్లోని పలువురు రైతులు వాపోతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సాగులో ఉన్న వారికే నిరుపేదలకే పట్టాలిస్తామని , అసైన్మెంట్ కమిటీ ప్రకటిస్తే దీనికి విరుద్ధంగా పామిడి మండలంలోని కొంతమంది రెవిన్యూ అధికారులు మామూలు తీసుకొని ఇష్టానుసారంగా పట్టాలు ఇచ్చారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. మండలంలో కత్రిమల, దేవరపల్లి, వంక రాజు కాలువ,

మిగతా 2లో



# గుంతలో పడి మతిస్థిమితంలేని మహిళ మృతి

లేపాక్షి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన లేపాక్షి గ్రామంలో వడ్డీల్ల బండ గుంతలో పడి మతిస్థిమితం లేని మహిళ మృతి చెందినట్టు హెడ్కాని స్టేబుల్ గంగాధర్ తెలిపారు. శనివారం మద్యాహ్నం గుంతలో వేలాడుతున్న మహిళ శవంను స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ నేపద్యంలో వెంటనే పోలీసులు, రెవెన్యూ సిబ్బంది అక్కడికి చేరుకుని శవంను బయటకు తీసి పంచానామా చేసినట్టు తెలిపారు. లేపాక్షి గ్రామానికి చెందిన రత్నమ్మ(45) అనే మహిళ గత కొంత కాలంగా మతిస్థిమితం లేక అక్కడక్కడ నీరుండే చోట్ల తిరిగేదన్నారు. అయితే శుక్రవారం నీటి గుంతలోపడి మృతి చెందిందన్నారు. మృతురాలికి ఒక కుమారుడు, కోడలు ఉన్నారు మృతురాలి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ఆసుపత్రికి తరలించినట్టు ఆయన పేర్కొన్నారు.

# అంగన్వాడి వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి



రాయదుర్గం టౌన్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె 5వ రోజు రాయదుర్గం మండలంలో కొనసాగింది. ఐదవ రోజు సమ్మె సందర్భంగా స్థానిక మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు కార్మికులు అంగన్వాడి వర్కర్ల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ పాల్గొన్నారు. ఐదవ రోజు సమ్మె ప్రారంభంలో నిన్నటి రోజున ప్రమాదంలో మరణించిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి చిత్రపటానికి సిఐటియు నాయకులు అంగన్వాడి వర్కర్లు మున్సిపల్ వర్కర్లు కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సమ్మెకు మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మద్దతు తెలిపారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ, అంగన్వాడి వర్కర్లు గత నాలుగు రోజుల నుండి చేస్తున్న సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తిప్పేస్వామి రాము వన్నూరు స్వామి ఆదిలక్ష్మి వన్నూరమ్మ తిప్పేరుద్ర నాగరాజు నరసింహులు సీనా మరియు మున్సిపల్ కార్మికులు , అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రాధమ్మ రుద్రమ్మ శోభ ఉల్లిగమ్మ మరియు రాయదుర్గం మండలం అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

# అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఆర్థిక సహాయం



శింగనమల మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ జూనియర్ ప్రభుత్వ కళాశాలలో మిరియాల వెంకటరామయ్య శెట్టి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మిరియాల వేణుమాధవ్ అధిక మార్కు సాధించిన విద్యార్థులకు శనివారం రూ. 6000 చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ముఖ్య అతిథులుగా అనంతపురం జిల్లా రీజినల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ సి సురేష్ బాబు, జిల్లా వృత్తి విద్య అధికారి వెంకట రమణ నాయక్, మిరియాల వేణుమాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మిరియాల వేణుమాధవ్ మాట్లాడుతూ సెకండ్ ఇయర్ ఇంటర్మీడియట్ విద్యార్థి కె రత్నకుమార్ 912 మార్కులు హేమలత. సిఇసి. 905 నరేంద్ర హెచ్ ఇ సి 645 సి మురళి సెకండ్ ఇయర్ హెచ్ సి 642 మార్కులు ఎం వినోద్ కుమార్ సీఈసీ ఫస్టియర్ 442 మార్కులు శ్రీ హరీష్ సిఈసి ఫస్ట్ ఇయర్ విద్యార్థి 436 బిందు హెచ్ఈసి ఫస్ట్ ఇయర్ 388 బాబు నాయక్ ఫస్ట్ ఇయర్ హెచ్ సి 301 ఈ సంవత్సరం అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు , పై చదువులు కూడా బాగా చదివే పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తామని హామీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ షఫీ, పద్యపాలకులు సుదర్శన్ చంద్రశేఖర్ ,సుబ్రహ్మణ్యం, కాళి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీవై పార్టీ ఏర్పాటు చేసిన రైతు భేరి సభను వైసీపీ ప్రభుత్వం అడ్డుకోవడం సరికాదు

### – బీసీవై పార్టీ జిల్లా సమన్వయ సారథి డాకా రాజు



**తాడిపత్రి మేజర్ న్యూస్:** పుంగనూరు నియోజవర్గంలో సద్దుం లో రైతుల కోసం తలపెట్టిన రైతు భేరి సభను వైసిపి ప్రభుత్వం అడ్డుకోవడంతో బీసీవై జిల్లా సమన్వయ సారథి డాకా రాజు యాదవ్ శనివారం తీవ్రంగా ఖండించారు. తాడపత్రి బిసివై ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపుంగనూరు నియోజకవర్గం లో బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ ఏర్పాటుచేసిన రైతు భేరి సభను పోలీసుల నోటీసులు ఇచ్చి అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతు బేరి సభ నిర్వహించడానికి పోలీసులు నిరాకరించడంతో సభ ఏర్పాటుకు పూర్తిస్థాయిలో అనుమతులు ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు స్పందించి రైతుభేరికి అనుమతులు ఇచ్చిందన్నారు. పోలీసులు ఎటువంటిసమాచారం ఇవ్వకుండా కోర్టు ఉత్తర్వులను దిక్కరించి సభ నిర్వహించడానికి అనుమతి లేదని అడ్డుకోవడం ఏమిటని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వానికి తొత్తులుగా చిత్తూరు జిల్లా పోలీసులు వ్యవహరిస్తున్నారు. ఎన్నిఅడ్డంకులు వచ్చినపుంగనూరు రైతుల పక్షానపోరాటం చేస్తామని వైసీపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ వై నాయకులు సుబ్బు,లక్ష్మి నారాయణ రెడ్డి,నవీన్,నాగేంద్ర,గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులిస్తే సాగులో లేకున్నా అసైన్‌మెంట్ పట్టాలు.!!

మొదటి పేజీ తరువాయి

జి కొట్టాల గ్రామాలలో ఏమాత్రం సాగులో లేకున్నా అధికార పార్టీ అండదండలతో అసైన్మెంట్ కమిటీలో భూములు ఇప్పించుకున్నారు. కానీ అన్ని చట్ట ప్రకారమే ఉన్న సాగులో ఉండి పంట సాగు చేస్తున్న అలాంటివారికి పట్టాలి ఇవ్వకుండా ఏమాత్రం సాగులో లేకుండా వారికే పట్టాలు పలువురు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా అసైన్మెంట్ కమిటీలో ఇచ్చిన పట్టాలను తాసిల్దార్ ఆర్డీవో ఒకటికి రెండుసార్లు పరిశీలించి పట్టాలు ఇవ్వాలి, ఎవరైనా తహశీల్దార్ కార్యాలయం దగ్గరికి వెళ్లి మాకు పట్టాలి ఇంకా రాలేదని అడిగితే సూటిగా రెండో లిస్టులో వస్తాయని చెబుతున్నారు. రెండవసారి పంపినీ ఉందో లేదో భగవంతుడికి తెలుసు. వీఆర్వోలు కొంతమంది అప్పుడే డబ్బులు, కత్రిమల 162 సర్వే నెంబర్లు గతంలో తహశీల్దారు చిన్నాన, ఉన్నప్పుడు లేకున్నా పట్టాలిచ్చి ఆన్లైన్లో వచ్చేటట్లు చేసుకున్నారు. ఇప్పించుకుని జలసాలు చేసుకున్నారు.

అలాంటి వారిని త్వరలోనే తహశీల్దార్ కు ఫిర్యాదు చేస్తామని రైతులు మోసపోయిన వారు లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా పై అధికారులు చర్యలు తీసుకొని అందరికీ న్యాయం జరిగేటట్లు చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# రాజకీయ వికృత క్రీడలు అర్బన్ బ్యాంకుపై ప్రయోగించకండి

మొదటి పేజీ తరువాయి

ఎస్.షేక్షావలి అనే వ్యక్తి యొక్క ఆస్తిని తనకా పెట్టుకుని వ్యాపారలోను 4 లక్షలు రూపాయలు నలుగురు వ్యక్తుల పేరు మీదుగా ఇవ్వడం జరిగింది. బ్యాంకు యొక్క నియమ నిబంధనలను అనుగుణంగా ఈ వ్యవహార ప్రక్రియ జరిగింది. ఇందులో ఒక వ్యక్తి మహమ్మద్ రఫీక్ అనే వ్యక్తికి తాలూకు ఆధార్ పాన్ కార్డులు ఇంటి పక్కన వారు తీసుకొచ్చి అకౌంట్ ఓపెన్ చేసి లోన్ తీసుకున్నారని ఆరోపణ చేయడం జరిగింది. ఈ ఆరోపణల్లో నిజానిజాలను ఆధారంగా మేము విచారణ చేపడుతున్నాము. ఈ విషయం తెలిసిన వెంటనే బ్యాంకు ఖాతాదారుడైన షెక్షావలికి చెప్పగానే , ఆయనతో మాకు తగాదాలు రావడం వల్ల ఆయన మహమ్మద్ రఫీక్ యొక్క లోన్ అమౌంట్ను లక్ష రూపాయలు వడ్డీ తో సహా బ్యాంకుకు మొత్తం చెల్లించడం జరిగింది బ్యాంకుకు ఒక్క రూపాయి కూడా నష్టాన్ని లేకుండా బ్యాంకు సొమ్ముకు మేము భద్రత కల్పించడం జరిగింది ,ఉద్యోగుల కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా అప్పటి బ్యాంకు మేనేజర్ పై శిక్ష ఉంటుందని తెలిపారు. కొద్దిమంది నీచరాజకీయాలు చేస్తూ, నీతి ,నిజాయితీ ,నిబద్ధత తో పని చేస్తున్నకే మా పాలకవర్గాన్ని,మమ్మల్ని ఇలాంటి క్లిష్ట సమయంలో కూడా అత్యధిక మెజారిటీ తో ,రెండోసారి ప్రజలంతా అభిమానంతో ఎన్నుకోవడం జరిగింది ,గత పాలకవర్గంపై ఎన్నో ఎంక్వయిరీలు చేసి ఒక్క రూపాయి కూడా పాలకవర్గం అవినీతి చేయలేదని చెప్పి ఆ విచారణ కమిటీలే తెలిపాయి జేయల్ మురళీధర్ అనే వ్యక్తి ఒక్క రూపాయి అవినీతికి పాల్పడిన ఆయన చొక్కా పట్టుకోని నిలదీయొచ్చని ఖాతాదారులకు డిపాజిట్ దారులకు భరోసాని కల్పించారు. మాకు పాలకవర్గంలో వివిధ పార్టీల నాయకులు విద్యావేత్తలు సామాజిక సేవా కార్యకర్తలతో అభివృద్ధి పథంలో మేము ఈ బ్యాంకుని తీసుకు వెళ్తుంటే మా అభివృద్ధిని ఓర్వలేక ఇలాంటి నీచ రాజకీయాలు ఇకనైనా మానుకోవాలని ఆయన తెలిపారు. బ్యాంకులో చిన్న ఉద్యోగి నుండి పై స్థాయి ఉద్యోగి వరకు ఎవరు ఏ చిన్న తప్పు చేసిన వారిని ఉపేక్షించేది లేదని కఠినంగా వ్యవహరించి వారిని శిక్ష పడే విధంగా బ్యాంకు పాలకవర్గం చేపడుతుందని తెలిపారు. ఇలాంటి అబూత కల్పనలు ,ఫేక్ ప్రచారాలు ఇకనైనా మానుకోవాలని బ్యాంకు వ్యవహారాలను చాలా పారదర్శకంగా మా పాలకవర్గం మా సిబ్బంది నిర్వహిస్తుందని ఆయన తెలుపుతూ 2020 జూలై 27తేదీ నుండి 2022 నవంబర్ 27 తేదీ వరకు జరిగిన లావాదేవీ ఏదైనా సమస్యలు ఉంటే మా పాలకవర్గ దృష్టికి తేవాలని వాటిని మేము సత్వరమే పరిష్కార మార్గం చూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈవో విజయభాస్కర్ ,రాంనగర్ బ్రాంచ్ మేనేజర్ మంజునాథ్, వైస్ చైర్మన్ బి రమణయ్య , డైరెక్టర్లు వడ్డే వెంకటాద్రి, సుంకర రమేష్ ,జంగంశెట్టి రామాంజినేయులు , గోల్డ్ భాషా, మాగిశెట్టి చంద్రశేఖర్ ,రొల్ల భాస్కర్ , వడ్డే మని, చింతా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# బుక్కరాయసముద్రంలో పర్యటించిన ఎమ్మెల్యే..

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వానికి పంపాలని అధికారులను ఆదేశించారు. రామిరెడ్డి కాలనీ, ఎల్బీ కాలనీలలోని సమ్మర్ స్టోరేజ్ ప్రక్కన ఉన్న నివాసితులకు ఇంటి పట్టాలు అందించే విధంగా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఆ కాలనీలో డ్రైనేజీ నిర్మాణం కొరకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకి సూచించారు. ఏమ్మెల్యే మాట్లాడుతూ.. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటునట్లు తెలిపారు. కాలనీలోని ప్రజలతో ఎమ్మెల్యే సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారన్నారు. ముఖ్యమంత్రి జగనన్నను మరోసారి ముఖ్య మంత్రి చేసుకుందామని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమాదేవి, ఎంపీడీవో తేజ్యోష్ణ,స్థానిక సర్పంచ్ పార్వతి సంబంధిత శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

నల్లచెరువు, మేజర్ న్యూస్: మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని పాఠశాలల విద్యా ర్థులు పాల్గొ న్నారు. వారు తయా రు చేసిన విజ్ఞానిక నమూనాలు ప్రదర్శిం చారు. మండల విద్యాధికారులు తిరు పాల్ నాయిక్, చెన్నకేశవ లు నమూ నాలు పరిశీలించి జిల్లా ప్రదర్శనకు ఎంపిక చేశారు. ఎపి మోడల్ స్కూల్ ఉపాధ్యా యులు తయారు చేసిన బ్లైండ్ స్టిక్, మోడల్ స్కూల్ చెందిన విద్యార్థి రషీద్ తయారు చేసిన స్మార్ట్ స్ట్రీట్ లైట్, నల్లచెరువు విద్యార్థినీయులు ప్రదర్శించిన ఎయిర్ అండ్ వాటర్ పొల్యూ షన్ నమూనాలు జిల్లా ప్రదర్శనకు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఉపాధ్యాయులు. శ్రీనాథ్ రెడ్డి, సుభాహాన్, షఫీ తదితరులు పాల్గొన్నారు.



# సర్వశిక్ష అభియాన్ సిబ్బంది పెన్‌డౌన్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: తమ న్యాయమైన హక్కుల సాధన కోసం రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు శనివారం మండల సర్వ శిక్ష అభి యాన్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పెన్ డౌన్ చేపట్టారు. దశాబ్దాలుగా విధులు నిర్వహిస్తున్న కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు లభించి సౌకర్యాలు కల్పించకపోవడం, వెట్టిచాకిరి చేయించు కోవడం తదితర సమ స్యల సాధన కోసం రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు తమ హక్కుల సాధన కోసం ఈ కార్య క్రమం చేపట్టామ న్నారు. రెగ్యుల రైజేషన్, వేతనాల పెంపు, తక్షణమే బకా యి వేతనాలు చెల్లిం పు తదితర సమస్యల సాధన కోసం గత నెల రోజులుగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇందులో భాగంగానే నేడు పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టామన్నారు. తక్షణమే తమ సమస్యల పరి ష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని , లేని పక్షంలో 20 నుండి సమ్మెలోకి వెళ్తామని వారు హెచ్చరించారు.



# ఏపీ రైతు సంఘం నియోజకవర్గ మహాసభలు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం నియోజకవర్గ మహాసభల కార్యక్రమాన్ని గుంతకల్లు మండల పరిధిలోని పాతకొత్తచెరువు బస్టాండ్‌లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి పి రామాంజనేయులు యాదవ్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు బి గోవింద్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నప్ప యాదవ్, సిపిఐ గుంతకల్ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సహాయ కార్యదర్శి రమేష్, గుత్తి, గుంతకల్, పామిడి కార్యదర్శులు ఎస్ గోపీనాథ్, రాందాస్, రాజు, ఎస్‌ఎండి గౌస్, రహీంలు పాల్గొని మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదని కేంద్ర, రాష్ట్ర ప్రజా ప్రతినిధులు చెబుతున్నారు. కానీ ప్రజలకు, రైతులకు హాని జరిగితే పట్టించుకునే నాథుడే కరువైనాడు. దానికి ఉదాహరణ గత సంవత్సరం అక్టోబర్లో అనంతపూర్ జిల్లాలో కొన్ని మండలాలను కరువు మండలంగా ప్రకటించారు. కరువు సహాయక చర్యలు చేపట్టకపోవడం బాధాకరమన్నారు. గుంతకల్లు నియోజకవర్గంలో పంటలు పండగ అనేక గ్రామాలలో వందలాది మంది హైదరాబాద్, గుంటూరు, బెంగళూరు, చెన్నై మొదలగు మహా నగరాలకు వెళ్లి వలసలు పోతున్నారు. ఉపాధి హామీ పనులు 200 రోజులకు పెంచి రూ.600లు దినసరి కూలీ ప్రకటించాలని, అదేవిధంగా ఎకరాకు 30000నుండి లక్ష రూపాయలు వరకు పంట నష్టపరిహారం ఇవ్వాలని,




50సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు నెలకు పదివేల రూపాయలు పింఛను ఇవ్వాలని, కౌలు రైతులకు కూడా పంట నష్ట పరిహారం ఇవ్వాలని, ఆంధ్రీనీవా ద్వారా నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందివ్వాలని, రాగులు పాడు దగ్గర తూముల పని తొందరలో పూర్తి చేయాలన్నారు. ఈ మహాసభల్లో ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నియోజకవర్గ నాయకులు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది. ఈ సభల్లో 16 మంది సభ్యులను కౌన్సిల్ సభ్యులుగా ఎంపిక చేసుకోవడం జరిగింది. అధ్యక్షులుగా వెంకట్ రాముడు గుత్తి. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రహీం పామిడి, ప్రధాన కార్యదర్శిగా రామాంజనేయులు యాదవ్ గుంతకల్లు, వీరితోపాటు 13 మంది సభ్యులను ఎంపిక చేసుకోవడం జరిగిందన్నారు.

### మల్బరీ సాగు తోనే
# అధిక దిగుబడులు

**-గ్రామీణ ప్రాంత రైతులకు అవగాహన కార్యక్రమం**
**-డివిజనల్ అధికారిని ఉషావర్ధిని**

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గ్రామీణ ప్రాంత రైతులకు మల్బరీ పంట సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని ఎడిఎస్ ఉషావర్ధిని తెలిపారు. మండలంలోని గ్రామీణ ప్రాంత రైతులకు మల్బరీ పంట పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని చాలామంది రైతులు వేరుసెనగ టమోటా దోష మిరప వరి తదితర పంటలను సాగు చేసి తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. మల్బరీ తోటలు సాగు చేసుకునే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహకరంగా సబ్సిడీలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎకరా మల్బరీ సాగుకు బిసి ఓసి రైతులకు రూ.18750లు అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ రైతులకు రూ.22,750లు



రేరింగ్ షెడ్డు నిర్మాణానికి బీసీ, ఓసీలకు రూపాయలు రూ.3లక్షలు ఎస్సీ, ఎస్టీ రైతులకు రూ.3లక్షల60వేలు 5 ఎకరాల భూమి ఉన్న రైతులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.3లక్షలు రేరింగ్ షెడ్ పరికరాలకు రూపాయలు రూ.37,500లు సబ్సిడీని ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు ఉపయోగించుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ నవీన్ కుమార్ టెక్నికల్ అసిస్టెంట్ గంగులప్పా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సుగ్లమ్మ దేవాలయంలో హెూమం

**-నూతన దేవాలయంలో సుగ్లమ్మ విగ్రహ ప్రతిష్ట**
**-అమ్మవారికి గంగనీరు తెచ్చిన సిద్దాపురం ప్రజలు**



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సిద్దాపురం గ్రామంలో ఆదివారం నూతన విగ్రహ ప్రతిష్టను ప్రతిష్టిం చడానికి గ్రామ ప్రజలు శనివారం గౌసిద్దేశ్వర ఆలయం నుండి పవిత్రమైన గంగను నూట ఒక్క మంది ముత్తైదులతో ప్రత్యేక హారతులు ఇచ్చి సిద్దేశ్వర దేవాలయం నుండి సుగ్గులమ్మ ఆలయానికి మంగళ హారతులతో, భాజా భజస్త్రీలతో, భక్తిశ్రద్ధలతో, భజన బృందంతో గంగను సిద్దాపురం గ్రామ ప్రజలు నూతనంగా ఏర్పడే ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం దేవి ఆలయంలో హెూమం నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం అమ్మవారి విగ్రహ ప్రతిష్టకు కర్ణాటక ఆంధ్ర రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నట్లు మండల కన్వీనర్ వన్నూరు స్వామి, ఎంపీపీ పవిత్ర, ఆలయ ధర్మకర్త, గ్రామ ప్రజలు తెలియజేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ వన్నూరు స్వామి ప్రసంగిస్తూ మా గ్రామంలో గత 15 సంవత్సరాల నుండి ఆలయ నిర్మాణం ఆగిపోయిందని ఆలయ నిర్మాణం కొరకు రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి వారి కుటుంబంతో పాటు చాలామంది దాతలు విరాళం అందచేసి, మా గ్రామంలో పవిత్రమైన దేవాలయాన్ని నిర్మించడానికి తోడ్పడడం వారందరికీ మా గ్రామ ప్రజలు కృతజ్ఞత భావం తెలియజేశారన్నారు. అమ్మవారి ప్రతిష్టకు పెద్ద సంఖ్యలో భక్తులు రావడం, మా గ్రామంలో దేవీ నామస్మరణం మార్మోగడం విశేషం.

# క్రైస్తవుల స్మశాన వాటికకు స్థలం మంజూరు

**-150 సంవత్సరాల తర్వాత నెరవేరిన కల**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి పట్టణంలోని క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ కానుకగా స్మశాన వాటికకు స్థలం మంజూరు చేసినట్లు 150సంవత్సరాల తర్వాత క్రైస్తవుల కల నెరవేరినట్లు గుంతకల్లు క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియన్ సభ్యులు తెలిపారు. గుంతకల్లు పట్టణంలోనే మోదీనాబాద్‌లో గల మెస్సి చర్చిలో గుంతకల్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్లు పట్టణానికి మొత్తంకి గాను ఒకే స్మశాన వాటిక ఉన్నట్లు దాంతో ఎన్నో సంవత్సరాలుగా ఎన్నో అవస్థలు పడుతున్నట్లు పేర్కొన్నారు. అంతే కాకుండా ఎవరైనా చనిపోతే ఆ శవాన్ని పూడ్చాలంటే ఇంతకుముందు శవాన్ని తీసి పూర్తిచేవారని ఎన్నో అవస్థలు పడే వారిని తెలిపారు. పట్టణం క్రైస్తవులకు స్మశాన వాటికకు స్థలం మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరగా వెంటనే ఆయన స్పందించి సమస్యను అడిగిన నెలరోజుల లోపే స్మశాన వాటికకు స్థలం మంజూరు చేయించినట్లు వివరించారు. గతంలో గుంతకల్లులో ఎంతోమంది ఎమ్మెల్యేలకు సమస్యను చెప్పిన ఎవరు పట్టించుకోలేదని వెంకటరామిరెడ్డి వెంటనే స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవుల అసోసియేషన్ తరపున వెంకటరామిరెడ్డిని వైయస్సార్ పార్టీని ఎప్పటికీ మర్చిపోమని పార్టీని ఆదరించి విజయం వైపు నడిపిస్తామని హామీ ఇచ్చారు. స్మశాన వాటికకు స్థలం మంజూరు చేయడమే కాకుండా వాటికి సంబంధించినటువంటి ప్రహరీ గోడ రాళ్లను మరియు వీధిలైట్లు రోడ్డు అన్ని ఎంపీ నిధుల ద్వారా త్వరలోనే ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు చెప్పారు. స్థలమును మంజూరు చేసి గుంతకల్లు క్రైస్తవులకు శాశ్వతంగా నిలిచిపోయే పని చేశారని ఆయనను మరిచిపోమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్సిపి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి బావన్నా, గుంతకల్లు క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కె ఎన్ జి పాల్, ట్రెజరర్ పి ఆంథోని, అసిస్టెంట్ సెక్రెటరీ ఇన్ జ్యోతి, రాజు, చీఫ్ అడ్వైజర్ స్టీఫెన్ బెనిఫిట్స్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ సిహెచ్ రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్‌ఆర్సిపి చేనేత జిల్లా కార్యదర్శిగా పోలూరు శివప్రసాద్

**యాడికి, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా చేనేత కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన పోలూరు శివప్రసాద్ అని నియమించడం జరిగింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాపై నమ్మకం ఉంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా చేనేత విభాగం కార్యదర్శిగా నియమించడం నా అదృష్టం చేనేత సమస్యలపై పోరాడుతానని అని తెలిపారు.



తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి యాడికి మండల కేంద్రమైన బొంబాయి రమేష్ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని శివప్రసాద్ తెలిపారు. సమస్యలు ఏమున్నా నా దృష్టికి తీసుకొస్తే పరిష్కార దిశగా చేస్తానని అన్నారు.

## పట్టు వస్త్రాలయం ప్రారంభం

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక మార్కండేయ స్వామి టెంపుల్ సమీపంలోని నూతనంగా శ్రీరామ పట్టు వస్త్రాలయం శనివారం వైఎస్‌ఆర్సిపి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు చేతుల మీదుగా ప్రారంభించారు తొలుత రిబ్బన్ కటింగ్ చేసి అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, వెంకట్ నాయుడు, రామ్మోహన్, అవుకు రాజు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో వెలసిన శ్రీవల్లి, దేవసేన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పురాతన ఆలయంలో షష్టి ఉత్సవాలను పురస్కరించుకొని అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారి అంగదాల కృష్ణయ్య ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు పి. వి నాగరాజు శర్మ శనివారం వేకువ జామునే స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. షష్టి రెండో రోజు ఉత్సవాల్లో భాగంగా స్వామి దర్శనార్థం ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పి. వి దివాకర శర్మ, వి. శివకుమార్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ యం. సి కరి బసప్ప, కమిటీ ప్రతినిధులు బి. వేమన్న, జి. శంకరయ్య, కె. టి విజయలక్ష్మి, జి. కె సుబ్బలక్ష్మి, ఉత్సవ కమిటీ ప్రతినిధులు కె. రామారావ్, విశ్రాంత అధ్యాపకులు కె. కె ప్రసాద్, సమస్త భక్తజనం పాల్గొన్నారు.



## సబ్ స్టేషన్‌ను ప్రారంభించిన వైసీపీ నాయకులు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మీ గ్రామంలో రైతులకు ప్రజలకు ఉపయోగపడే విధంగా మీరు ఇప్పుడు కరెంటు కోతలు వలన అధిక లోడు కరెంటు ఉండడం వల్ల ట్రాన్స్ఫార్మర్లు మీటర్లు ఫ్యాన్లు మిక్సీలు కాలిపోతున్నాయి. మీకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సబ్ స్టేషన్ ఇప్పిస్తానని ఎన్నికల సమయంలో చెప్పారు. అందులో భాగంగానే ఇచ్చిన మాట ప్రకారం శనివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రజా నాయకుడు కత్రిమల చెన్నకేశవరెడ్డి రూరల్ కనిపించిన నారాయణరెడ్డి సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి అధికారుల చేతుల మీదుగా సబ్ స్టేషన్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.



## విద్యార్థుల బాధ్యత తల్లిదండ్రులది కూడా..

**యాడికి, మేజర్ న్యూస్ :** విద్యార్థిని, విద్యార్థుల చదువు వారి భవిష్యత్తు తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఒక ఉపాధ్యాయ కాదని ఇంటి లో తల్లిదండ్రులకు కూడా ఎంతో బాధ్యతని ప్రధాన ఉపాధ్యాయులు పేరెంట్స్ సమావేశంలో తెలిపారు. శనివారం జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులు ఒక చదువు మాత్రమే చెప్తారని మిగతావి తల్లితండ్రులు చూసుకోవాలని తమ పిల్లలు ఎన్ని గంటలకు ఇంటికి వస్తున్నారని ట్యూషన్ కి వెళ్లి ఎప్పుడు వస్తున్నారని ముఖ్యంగా వారికి టీవీ సెల్ ఫోన్లు నేర్పరాదని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.



## క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి లో ఎబినేజర్ చర్చిలో పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ అధ్వర్యంలో ఐక్య క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, ఏఆర్ డిఎస్పి విజయ్ కుమార్, హిందూపూర్ నుంచి రెవరెండ్ పాస్టర్ సజీవరాయ హాజరయ్యారు. ఈ సందర్భంగా చర్చి నిర్వాహకులు ఎమ్మెల్యేని పూలమాలలు దృశ్యాలు వాళ్ళతో సన్మానించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో చర్చి ప్రాంగణం కిటకిటలాడింది. ఈ సందర్భంగా రెవరెండ్ పాస్టర్ సజీవరాయ భక్తులకు దైవ సందేశం అందించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఏసు క్రీస్తు జననం మానవాళి అంతటికీ శుభదినం అన్నారు. భక్తులు ఏసు చూపిన శాంతి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. చర్చిలో ఆలపించిన భక్తిగీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఓబుళపతి, నాయకులు మాధవరెడ్డి, పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, కౌన్సిలర్ చెరువు భాస్కర్ రెడ్డి పలువురు క్రిస్టియన్ మత పెద్దలు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్ శివశంకర్ రెడ్డి



శింగనమల మేజర్ న్యూస్ : వైయస్ఆర్సీపీ రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్ శివశంకర్ రెడ్డి నీ శనివారం నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు వైఎస్ఆర్సిపి రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీ రామ్ రెడ్డి కి ఇతర వైకాపా నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు.

## శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో రుద్ర హెూమం



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలో వెలిసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో శనివారం అంగరంగ వైభవంగా అర్చకులు రుద్ర హెూమాన్ని నిర్వహించారు. ఉదయం నుంచే గణపతి పూజ, నవగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ రుద్ర హెూమంలో శివ మాలాధారణ స్వాములు పాల్గొన్నారు. అనంతరం శివ స్వాములు ఇరుముడితో శ్రీశైలం కి పాదయాత్ర తో బయలుదేరారు.

## ఎస్ఎస్సి మోడల్ పేపర్లను విడుదల చేసిన రత్నాకర్



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : యుటిఎఫ్ ఆధ్వర్యంలో తయారుచేసిన ఎస్ ఎస్ సి మోడల్ పేపర్లను సత్యసాయి మేనేజింగ్ ట్రస్ట్ ఆర్ జె రత్నాకర్ విడుదల చేశారు. శనివారం ఈ మోడల్ పేపర్లను విడుదల చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ పరీక్షల ముందు ఇలాంటి మోడల్ పేపర్లను విడుదల చేయడం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ 25 సంవత్సరాల అనుభవం కలిగిన ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల చేత ఈ మోడల్ పత్రాలను తయారు చేయించడం జరిగింది. గత సంవత్సరం దాదాపు 85 శాతం ప్రశ్నలు అన్ని సబ్జెక్టులలో ఈ మోడల్ పేపర్లలోనే వచ్చాయని ఈసారి కూడా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా తయారుచేసి అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిలు, నాయకులు, శివకుమార్, నరేష్, గోపి, శ్రీనివాసులు, రమేష్, కృష్ణ, బాబయ్య, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రిలో పర్యటించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుధారాణి

తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి పట్టణంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుధారాణి శనివారం పర్యటించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అన్ని పార్టీల నాయకులతో కలిసి ఓటర్ల జాబితా పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా పై పలు సూచనలు సలహాలను అందజేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని అధికారులకు సూచించారు.



# అభివృద్ధికి కాదు.. నీ అరాచకానికే టీడీపీ అడ్డు పడుతుంది

**- బాధితులకు పరిహారం ఇచ్చి అభివృద్ధి చెయ్ ఎవరొద్దన్నారు**

**- ఎమ్మెల్యే కేతిరెడ్డికి.. పరిటాల శ్రీరామ్ కౌంటర్**



ధర్మవరం మేజర్ న్యూస్ : ధర్మవరం నియోజకవర్గంలో జరుగుతున్న ఏ అభివృద్ధి కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ అడ్డుపడలేదని.. ఎమ్మెల్యే కేతిరెడ్డి చేస్తున్న అరాచకానికి మాత్రమే అడ్డుపడుతున్నామని టీడీపీ నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు. ధర్మవరంలో అభివృద్ధికి టీడీపీ అడ్డుపడుతోందంటూ కేతిరెడ్డి చేసిన నిరసన కార్యక్రమంపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ శనివారం మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో కేతిరెడ్డి ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని చెప్పేందుకు జిల్లేడు బండ ప్రాజెక్టు ఒక్కటి చాలన్నారు. 4గ్రామాలను, 17వందల ఎకరాలను ముంచేస్తూ ప్రాజెక్టు కడుతుంటే.. కనీసం నిర్వాసితులతో మాట్లాడాల్సిన అవసరం లేదా అని నిలదీశారు. వారికి పరిహారం ఇవ్వకుండా అంత హడావుడిగా ఎందుకు పనులు చేస్తున్నారని ప్రశ్నించారు. వారు ఆత్మహత్యలే శరణ్యమంటే.. టీడీపీ బాధితుల పక్షాన నిలబడిందన్నారు. అదానీ పవన్ ప్లాంట్ కోసం రోడ్డు నిర్మించాలని.. తాడిమర్రిలో ఏళ్ల తరబడి ఉంటున్న ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ హాయంలో ఇళ్ల పట్టాల కోసం వేల ఎకరాలు సేకరిస్తే.. మీ అనుచరులకు అనుకులంగా ఉండే చోట ప్లాట్లు ఇచ్చి.. సామాన్యులకు నివాస యోగ్యం కాని చోట స్థలాలు ఇచ్చారన్నారు. పైగా ఒక ఎమ్మెల్యేగా ఉండి కులాల గురించి మాట్లాడే స్థాయికి దిగజారిపోయావన్నారు. మరిమేకలపల్లిలో ఏ సామాజిక వర్గ ప్రజలకు న్యాయం చేశావో చెప్పాలన్నారు. ధర్మవరంలో మైనార్టీల మనోభావాలు దెబ్బతినేలా కబరస్తాన్ ను కూల్చివేస్తే.. తాము ప్రశ్నించామన్నారు. తాము వీటిని ప్రశ్నిస్తే.. అభివృద్ధికి అడ్డుపడినట్టా అని నిలదీశారు. ఇంత అరాచకాలు చేస్తున్న కేతిరెడ్డిని చూస్తే ధర్మవరం ప్రజలు దెయ్యంలా భయపడుతున్నారన్నారు. అంతా బాగున్న చోట, గ్రామాల్లో గుడ్ మార్నింగ్ చేస్తున్నావ్ కానీ.. సమస్యలు ఉన్న చోట నువ్వు గుడ్ మార్నింగ్ చేయడం లేదని విమర్శించారు. వందల ఎకరాలు పేదల నుంచి లాక్కొని.. నీ అనుచరులకు ఇచ్చేందుకు భూ మాయ చేస్తున్నావని.. ఇవన్నీ టీడీపీ వచ్చాక విచారణ జరుగుతుందన్నారు.

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రెడ్ డైరీ గురించి మాట్లాడుతున్నావ్ కేతిరెడ్డి.. అందులో నీ పేరు కచ్చితంగా ఉంటుందని శ్రీరామ్ అన్నారు. నీతో పాటు నీ చెంచాలు, ప్రజల్ని ఇబ్బంది పెట్టే అధికారుల పేర్లు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కమతం కాటమయ్య, ఫణి కుమార్, పురుషోత్తం గౌడ్, నాగూర్ హుస్సేన్, తలారి చంద్రమోహన్ బాబు, సనత్ కుమార్, బీబీ, ఎస్సీ సెల్ నాయకులు పోతలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఫిజియాలజీలో నిరంతర వైద్య విద్యా సదస్సు



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ వైద్య కళాశాల అనంతపురంలోని శరీర ధర్మ శాస్త్ర విభాగం ప్రధాన విభాగాధిపతి డాక్టర్ సరళ ఆధ్వర్యంలో నిరంతర వైద్య విద్యా సదస్సు ను నిర్వహించారు. ఊపిరితిత్తుల విధుల పరీక్షలు , వ్యాధి నిర్ధారణ,వాటి క్లినికల్ పరీక్షల పైన పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులకు నిర్వహించే నిరంతర వైద్య విద్యా సదస్సు ను ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఆరేపల్లి శ్రీదేవి జ్యోతి ప్రజ్వలన గావించి లాంచనంగా ప్రారంభించారు. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుంచి సుమారు వంద మంది వరకు పాల్గొన్నారు. ఈ సదస్సులు డాక్టర్ పావని, డాక్టర్ శ్రీధర్ రావు, డాక్టర్ ప్రేమ్ కుమార్, డాక్టర్ సరళ, డాక్టర్ ఇందిర, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ రాధిక తదితరులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తరగతులు నిర్వహించారు. ఇంఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ నిరంతరం వైద్య విద్యా సదస్సుల ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు నూతన వైద్య విద్యా పద్ధతులను, పరిశోధనలను తెలుసుకునేందుకు వీలుంటుందని, ఎక్కువగా పరిశోధనలు జరిపితే అద్భుతమైన ఆవిష్కరణలు కనుగొనేందుకు వీలవుతుందని తెలిపారు. చాలా బాగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఫిజియాలజీ విభాగం వారిని అభినందిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమం లో అనాటమీ ప్రధాన విభాగాధిపతి డాక్టర్ ఉమామహేశ్వరరావు, ఫిజియాలజీ విభాగాధిపతి డాక్టర్ సరళ, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఇందిర, డాక్టర్ రాధిక, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ శ్రావ్య కీర్తి, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు డాక్టర్ ఎడ్విన్ ఇజ్రా పాల్, డాక్టర్ సెల్వకుమార్, డాక్టర్ అర్చన దేవి, డాక్టర్ నితిన్ శర్మ, డాక్టర్ ఎం సునీత తదితరులు పాల్గొన్నారు.

## దానిమ్మ తోటలో ఎలుగుబంటి

మడకశిర మేజర్ న్యూస్ : నిశ్శహస్థితలో ఓ రైతు దానిమ్మ తోటలో ఎలుగుబంటి కదలలేని కొట్టుమిట్టాడు తొంది. ఎలుగుబంటి ఆవాసంగా చేసుకొని తోటలో వుంటోందన్న సమాచారంతో సమీప పోలాల్లోకి వెళ్ళడానికి రైతులు వెనుకంజ వేస్తున్నారు. గడిచిన రెండు రోజులుగా తోటలోనే ఎలుగుబంటి మకాం వేయడంతో తోట యాజమాని అటు వెళ్ళడానికి సహాసించలేక పోతున్న వైనం బుళ్ళ సముద్రం -బి. రాయాపురం గ్రామాల నడుమ తోటలో చోటు చేసుకుంది. సాధారణంగా వన్యప్రాణులు రావడం పోవడం పరిపాటిగా మరిందని తోట యజమాని సత్యనారాయణ తెలిపారు. అయితే తన తోట లోకి వచ్చిన ఎలుగుబంటి పరిస్థితిని తిలకిస్తే ఆరోగ్యం బాగా క్రీణించినట్లు తెలుస్తోందని ఈ నేపత్యంలోనే కదల లేని స్థితిలో తోట కే పరిమితం అయినట్లు అనమానం వ్యక్తం చేశారు . తోటలో తిష్ట వేసిన ఎలుగు సమాచారాన్ని ముందుగా అటవి శాఖాధికారులకు చేరవేసానన్నారు.



## వైకుంఠ ఏకాదశి పోస్టర్ విడుదల



మడకశిర మేజర్ న్యూస్ : ప్రముఖ ఆధ్యాత్మిక , పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతూ వస్తున్న శ్రీ నీలకంఠాపురం సామూహిక దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశి కి ముస్తాబు అవుతోంది. ఈనేపత్యంలోనే అత్యంత ప్రాచుర్యాన్ని పొందిన ముక్కోటి ఏకాదశి ని పురస్కరించు ఆలయాల కమిటి చైర్మన్ , మాజీ మంత్రి రఘువీరా రెడ్డి పర్యవేక్షణలో కార్యక్రమాలు ఉపందు కున్నాయి. ఇందులో భాగంగానే శనివారం ముక్కోటి ఏకాదశికి సంబంధించి కార్యక్రమాల వివరాల గోడపత్రి కలను రఘువీరా కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ అర్చకుల నేతృత్వంలో ఆవిష్కరించారు . ముక్కోటి ఏకాదశి న దైవాలయాన్ని సందర్శించి దైవ కృపకు పాత్రులు కావడంతో పాటు అదిఖ సంఖ్యలో భక్తజన సందోహం తరలివచ్చి మోక్ష సిద్ధి పొందాలని హితవు పలికారు.

## సెయింట్ అగస్టీన్ పాఠశాలలో

# సెమీ క్రిస్మస్ వేడుకలు..



అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : నగరంలోని రామచంద్ర నగర్ లో ఉన్న సెయింట్ ఆగస్టీన్ పాఠశాల ( చర్చి స్కూల్)లో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, క్రిస్మస్ ట్రీ లు, స్టార్లతో ఎంతో అందంగా అలంకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ విజయ్ కుమారి ఏసుప్రభు సందేశాన్ని వివరించారు. ముఖ్య అతిథులుగా డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్ రెడ్డి, రెవరెండ్ ఫాదర్ జోసఫ్, పాఠశాల పూర్వ విద్యార్థిని, మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ శ్రావ్య కీర్తి ఇచ్చేశారు. విద్యార్థినీ విద్యార్థులు తమ నృత్య నాటికలకు అలరించారు. ముఖ్యఅతిథి ఒకటి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ దేవదేవుడు, రాజాధిరాజు అయిన ఆ ఏసుప్రభు ను మనసారా కీర్తిస్తూ, ఆయన ఆశీస్సులు పిల్లలపై సదా ఉండాలని ఆకాంక్షించారు. అనంతపురం పట్టణంలో గ్రంథాలయం వారి నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. చిన్మయ మిషన్ వారి నిర్వహించిన భగవద్గీత పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కూడా బహుమతులు ఇచ్చారు. చిట్టి పొట్టి విద్యార్థినిలు జింగిల్ బెల్స్ జింగిల్ బెల్స్ అంటూ ఆ ప్రభువు పాటలను స్తుతించారు. ఆర్ సి ఎం పాఠశాల, సెయింట్ మేరీ పాఠశాల విద్యార్థులు ఆ ఏసుప్రభును స్తుతిస్తూ నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.

## బొంతలపల్లిలో పశువైద్య చికిత్స శిబిరం..



తనకల్లు, మేజర్ న్యూస్ : మండలం బొంతలపల్లి గ్రామం నందు గల ప్రభుత్వ పశు వైద్య శాల నందు శనివారం పశువులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధులకు చికిత్సను అందించగా, అనంత పురం డిఎల్ డి ఏఈ ఓ సుధాకర్ హాజరయ్యారు. ఈ కార్యక్ర మంలో గర్భకోశ వ్యాధులతో ఇబ్బంది పడుతున్న పశువులకు పరీక్షించి నిపుణులు చికిత్సలు చేశారు. పలు గ్రామాల నుండి దాదాపుగా 30 పైగా పశువులను పశువై ద్యశాలకు తీసుకొని రావడం జరిగింది. ఇటువంటి కార్యక్ర మాన్ని ఏర్పాటు చేసినందుకు గ్రామస్తు లు, స్థానికులు వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్, ఎం. కేశవయ్య అసిస్టెంట్ డైరెక్టర్ తనకల్లు , డాక్టర్ హరినాథ్ రెడ్డి స్థానిక పశు వైద్యులు, పి విజయ్ కుమార్ పశువైద్య సహా యకులు బొంత లపల్లి,కే రెడ్డి మణికంఠ పశుసంవ ర్ధక సహాయకులు ఎం సి నరసింహులు, గోపాలమిత్ర, గ్రామ స్తులు రైతులు తదిత రులు పాల్గొన్నారు.

## 18 నుంచి కోర్టు విధులు బహిష్కరణ

కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టమును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కదిరి న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షులు మహమ్మద్ సైదుల్లా ఆధ్వర్యంలో సమా వేశం ఏర్పాటు చేశారు. ఈనెల 18 నుండి 29వ తేదీ వరకు కోర్టు విధులను బహిష్కరి స్తున్నట్లు పేర్కొన్నారు. ల్యాండ్ టైటిల్ చట్టము వల్ల సామాన్య రైతులు, భూ యజమానులు నష్టపోతారని, ఈ చట్టం ద్వారా రెవెన్యూ అధికారులకు సర్వ అధికారాలు కల్పించడం మంచిది కాదన్నారు. ప్రభుత్వం ఈ చట్టం వెంటనే రద్దు చేయాలని అందుకోసం విధుల బహిష్కరణ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

## గ్రూప్ 1,2 రిక్రూట్మెంట్ ప్రిలిమినరీ పరీక్షలకు ఉచిత శిక్షణ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఏపీపీఎస్సీ నిర్వహించే గ్రూప్ 1,2 రిక్రూట్మెంట్ ప్రిలిమినరీ పరీక్షల కు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణకు ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ కు చెందిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా సంచాలకులు కుష్బూ కొఠారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్ 2 కు ఈనెల 22వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, మొత్తం వందమంది అభ్యర్థులు చొప్పున ఈ నెల 27 నుంచి 45 రోజులు వరకు ఉచిత శిక్షణతో పాటు స్టైపండు, స్టడీ మెటీరియల్ అందజేయ పడుతుందని ఆమె తెలిపారు. గ్రూప్ 1 అభ్యర్థులు ఈనెల 37వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, మొత్తం 60 మంది అభ్యర్థులకు జనవరి 5 నుండి 60 రోజులు పాటు ఉచిత శిక్షణతో పాటు స్టైఫండ్, స్టడీ మెటీరియల్ చేయబడుతుందని ఆమె తెలిపారు. అభ్యర్థుల ఎంపిక విధానం డిగ్రీలో వచ్చిన మెరిట్ అవరంగా ఉచిత శిక్షణకు ఎంపిక చేయబడుతుందని సంచాలకులు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటా తో పాటు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ మార్క్ లిస్ట్ లు, కుల ధృవీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రం ( లక్ష లోపు) ఆధార్, బ్యాంకు పాస్ బుక్, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి గ్రూప్ 2 కు నెల 22న, గ్రూప్ 1 కు ఈనెల 30వ తేదీ లోపు జిల్లా బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బూ కొఠారి తెలిపారు.

# నూతన ఆవిష్కరణలు, అభివృద్ధిని సాధించడానికే 'ప్రజ్ఞ'

**– కళాశాల విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థుల సంఖ్య మరింత పెరగాల్సిన అవసరం ఉందని కళాశాల విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో కళాశాల విద్యాశాఖ ప్రతిభ ఉన్న విద్యార్థులను, కళాశాల అధ్యాపకులను ప్రోత్సహించడానికి, ఉన్నత విద్యలో నూతన ఆవిష్కరణలు, అభివృద్ధి సాధించేందుకే 'ప్రజ్ఞ'తో తొలిసారిగా వార్షిక అవార్డుల పండుగను శనివారం అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పోలా భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థులు కేవలం బోధన కు పరిమితం కాకుండా వారిలో నైపుణ్యాన్ని సామర్థ్యాన్ని పెంచడానికి ఎంతో కృషి చేస్తున్నామని తెలిపారు. సామాజికలను సమతుల్యం చేసేలా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇందుకు తగిన ప్రణాళికలు రూపొందిస్తూ ఉన్నామని తెలిపారు. సామాజిక భావోద్వేగాలను అదుపు చేసుకున్నప్పుడే జీవితం సంతోషం ఆనందం గా ఉంటుందన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయ అవకాశాలను కల్పించాలని ఉద్దేశంతో ప్రత్యేక జాబ్ పోర్టల్ ఏర్పాటు చేశామని, ఇందులో వేయి కంపెనీలు రిజిస్టర్ చేసేలా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. జేఎన్టీయూ యూనివర్సిటీ వీసీ రంగా జనార్దన్ మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం యువదేశంగా దూసుకుపోతుందని తెలిపారు. మెదసుపరంగా మనం అభివృద్ధి సాధించాలని, మన ఆలోచనలు వాస్తవ రూపంలోకి తీసుకురాలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశంగా చెప్పుకుంటున్నామని చెప్పారు. ఆలోచనలను పేరెంట్స్ గా తీసుకొచ్చి వస్తు ఉత్పత్తిలో ప్రగతి సాధిస్తే అభివృద్ధి చెందిన దేశంగా మన మెదగడానికి అవకాశం ఉంటుందన్నారు. అందుకే యువత ముందుకు వచ్చి జాతి నిర్మాణంలో కీలకపాత్ర కోసం చేయాలని సూచించారు. విద్యార్థులు ఆర్ట్స్ కళాశాల ఎంతో కృషి చేస్తుందని ప్రిన్సిపల్ ఏ సి ఆర్ దివాకర్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం ఐదు అంశాల్లో 150 మందికి పైగా అవార్డులను కమిషనర్ కు వీసి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యాశాఖ అధికారులు తులసి, ఆర్జెడి నాగలింగారెడ్డి, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన

## పసలూరు, ఇటుకులపల్లి ప్రజలు

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : ఎన్నో ఏళ్ల కలను సహకారం చేస్తూ ఇటుకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రెండు గ్రామాలను బుక్కరాయ సముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలోకి తీసుకొస్తూ ప్రభుత్వం



ఉత్తర్వులు జారీ చేయడం పట్ల జడ్పీటీసీ నీలం భాస్కర్ హర్షాన్ని వ్యక్తం చేశారు. అనంతరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివరెడ్డికి గ్రామస్తులు పుష్ప గుచ్ఛాన్ని ఇచ్చి సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. జడ్పీటీసీ మాట్లాడుతూ..ఎన్నో ఏళ్లుగా పసులూరు, టీ కొత్తపల్లి గ్రామాలుఇటుకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండటం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవాళ్లమని ఈ సమస్యను ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దృష్టికి తీసుకెళ్లడంతో ఈ సమస్యని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడం జరిగింది. పశులూరు, పి.కొత్తపల్లి గ్రామాలను బుక్కరాయసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలోని కలపటంతో రెండు గ్రామాల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బండి భాస్కర్ రెడ్డి, నేసే ఆదినారాయణ, కొండారెడ్డి, జి భాస్కర్ రెడ్డి, ఈ కాశప్ప ఈశ్వరయ్య, నేసే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నిమ్మల భాస్కర్

బుక్కరాయసముద్రంమేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గం లోని వైయస్సార్సీపీ నాయకులకు పలువురికి వైఎస్సార్సీపీ అనుబంధ కమిటీల్లో చోటు లభించింది. వైయస్సార్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. బుక్కరాయ సముద్రం మండలం పసులూరు కొత్తపల్లి గ్రామానికి చెందిన నిమ్మల భాస్కర్ కు జిల్లాస్థాయిలో చేనేత విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నిమ్మల భాస్కర్ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ,రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



## హ్యాండ్ బాల్ పోటీలలో కళ్యాణదుర్గం

## విద్యార్థుల ఎంపిక అభినందనీయం

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ శనివారం పట్టణంలోని నార్త్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ హ్యాండ్వబాల్ పోటీలలో వివిధ స్థాయిలో పాల్గొని జిల్లా స్థాయికి గుర్తింపు పొందడం అభినందనీయమని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ నెల 23వ తేదీ నుంచి జరిగే గుంటూరు జిల్లా తెనాలిలో నిర్వహించే బోయే రాష్ట్రస్థాయి టోర్నమెంటుకు పాల్గొనుటలో అభినందనీయమని ఈ సందర్భంగా నార్త్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి బాయి, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేశులు, పాఠశాల పిడి కిరణ్ చౌదరి, షకీలా, పద్మావతి, శివన్న పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులకు

# దరఖాస్తు చేసుకోండి..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా లో గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలలో 2023బి24 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న మూడు అధ్యాపక, ఉపాధ్యాయ పోస్టులకు ఆరు లైన్ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అన్నాదొర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రిజర్వేషన్ ప్రాతిపదికన జే యల్ జువాలజీ సబ్జెక్టుకు (ఎస్సీ ఉమెన్), జే యల్ కెమిస్ట్రీ (ఉమెన్), పీజీటీ ఇన్ బయోసైన్స్ (ఎస్సీ ఉమెన్) ఖాళీలు ఉన్నాయన్నారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులను ఈ నెల 17 నుంచి 21వ తేదీ లోపు అనంతపురం నగరంలోని నవోదయ కాలనీలో ఉన్న గిరిజన గురుకుల పాఠశాలలో అందించాలని తెలిపారు. 23న నవోదయ పాఠశాలలో దరఖాస్తు చేసుకున్న వారికి డెమో ఉంటుందని తెలిపారు. అర్హులైన విద్యారత ఒరిజినల్ సర్టిఫికెట్స్ హాజరు కావాలన్నారు. ఇంగ్లీష్ మీడియం అభ్యర్థులే అర్హులన్నారు. బాలికల పాఠశాలలో పనిచేయుటకు మహిళా అభ్యర్థులు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్: 9948100343, 8309005097 కు సంప్రదించాలని తెలిపారు.

# రాష్ట్ర భవిష్యత్తుకు బాబు షూరిటీనే గ్యారంటీ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర భవిష్యత్తు అన్ని రంగాలలో బాగు పడాలంటే బాబు షూరిటీలతోనే సాధ్యమని పెనుకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సత్య సాయి జిల్లా తేదేపా అధ్యక్షులు బికే పార్థసారథి అన్నారు. ఆయన మండల పరిధిలోని కరావులపల్లి, కరావులపల్లి తాండాలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన గడపగడపకు తిరుగుతు అధికారం రాగానే అమలయ్యే ష్యూరిటీల గురించి గడపగడపకు వివరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు రాష్ట్ర అన్ని రంగాలలోనే అధోగతి పాలయ్యిందని, ఈ అసమర్థ అవినీతి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వల్ల నేడు యువతకు ఉపాధి లేక రైతులకు ఆదుకొనే వారు లేక అన్ని రంగాలలోను రాష్ట్రం సర్వనాశనమయ్యిందని, తిరిగి రాష్ట్రం పుంజుకోవాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందని ఆయన వివరించారు. నేడు అనేక రంగాలలో అవినీతి పెరుకుపోయిందని, ఇసుక దోపిడి, విద్యారంగం అధోగతి, ఉద్యోగ కల్పన చేయలేదని, ఆర్థిక వనరులను సృష్టించలేని ఈ ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రుణాంధ్రప్రదేశ్‌గా ఇచ్చారని, ప్రజలు కూడా వీటిన్నింటిని గమనిస్తున్నారని, చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు కార్యదర్శి దేవా నరసింహప్ప, మండల కన్వీనర్ సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, మాజీ జడ్పిటిసి గోపాల్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి భాస్కర్ రెడ్డి, మైనార్టీ సెల్ యువనాయకుడు ఉమర్‌ఖాన్, తేదేపా సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి, ఈడిగ ప్రభాకర్, కన్నారెడ్డి, గిరిధర్ గౌడ్, రామ్మోహన్, సుబ్బారాయుడు, వేణుగోపాల్, రామాంజినేయ రెడ్డి, గంగిరెడ్డి, రామంజినేయ రెడ్డి, పాలసముద్రం మనోహర్, మాజీ సర్పంచ్ తిరుపాలు, వాడిగేపల్లి సర్పంచ్ నరసింహమూర్తి, నీలకంఠారెడ్డి, మణిశేఖర్‌రెడ్డి, వాల్మీకి సోమశేఖర్, శీనా, షన్ముఖ్‌తో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి..

**-ఎంపిపి నాగమ్మ ,ఎంఈఓ శ్రీనివాసులు**



**రామగిరి మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు రామగిరి మండలంలోని ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలు జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల, కుంటిమద్ది ,పోలేపల్లి ,నసనకోట ,పేరూరు నసనకోట గురుకుల పాఠశాల, పేరూరు పాఠశాల నుంచి విద్యార్థులు తయారుచేసిన వైజ్ఞానిక నమూనాలను రామగిరి మండల ఎంపీపీ నాగమ్మ ఎంఈఓ శ్రీనివాసులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ నైపుణ్యం పరిశీలన దృక్పథం పెంపొందించుకోవాలని ఆయన తెలిపారు. అలాగే విద్యార్థులు తయారు చేసిన నమూనాలు చాలా అద్భుతంగా ఉన్నాయి అని విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను బయటకు తీసేందుకు సైన్స్ అనేది ఒక మార్గం అని ఆయన తెలిపారు. అలాగే వైజ్ఞానిక ప్రదర్శనలో మంచి నైపుణ్యం సాధించిన విద్యార్థులను జిల్లాస్థాయిలో జరిగే ప్రదర్శనకు ఎంపిక చేసామని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, వివిధ పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపిన బికె



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం, సోమందేపల్లి మరియు గోరంట్ల మండలాలకు చెందిన అంగన్వాడీలు కలిసి సోమందేపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. వీరికి మద్దతు తెలిపి అనంతరం పార్థసారథి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యుటీ ఇవ్వాలని, గత ఆరు నెలల నుండి పెండింగ్లో పెట్టిన సెంటర్ అద్దెలు, టిఏ బిల్లులు తక్షణం చెల్లించాలని, ఆయాల ప్రమోషన్లకు వయోపరిమితి 50సంవత్సరాలకు పెంచి, రాజకీయ జోక్యాన్ని నివారించాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు, ప్రమోషన్లు కల్పించాలని, ఫేస్ రికగ్నైజేషన్ యాప్ రద్దు చేయాలని, సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, బీమా అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించి, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వానికి మొరపెట్టుకున్న ఏ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేసిన చర్యలు పేరుతో కాలయాపన తప్ప సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని నిధి లేని పరిస్థితుల్లో అంగన్వాడి కార్మికులు నిర్వాహిక సమ్మెలోకి వెళ్లడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అంగన్వాడీ ఉపాధ్యక్షురాలు నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శన విజ్ఞానాన్ని పెంపొందింప చేస్తుంది

**- డీఈఓ మీనాక్షి దేవి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** వైజ్ఞానిక ప్రదర్శనలు మంచి విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని డీఈఓ మీనాక్షి దేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఎందు మండల సాయి వైద్యానికి ప్రదర్శనకు వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో మండలంలో నందుగల ప్రాథమికోన్నత పాఠశాలలు 10 ఉన్నత పాఠశాలలు 18లలో విద్యార్థులు పాల్గొనడం నిజంగా సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు వివిధ వైజ్ఞానిక విషయాలను తెలిపే వాటిని వారు పరిశీలించారు. ఆ వైజ్ఞానిక ప్రదర్శన యొక్క వివరాలను కూడా విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనకు తోడ్పాటు చేసి, సహాయ సహకారాలు అందించిన ఆయా పాఠశాలల హెచ్ఎం లకు ఉపాధ్యాయులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో మూడు ఉత్తమ ప్రదర్శన చేసిన వారికి వారు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం. సుమన, ఉన్నత పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేరూరు నుంచి శబరిమలకు అయ్యప్ప భక్తుల పాదయాత్ర



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని పేరూరు నుంచి మొట్టమొదటిసారిగా మంగళ గౌతమ్ అనే అయ్యప్ప భక్తుడు మొట్టమొదటిసారిగా పేరూరు నుంచి శబరిమల కు పాదయాత్రతో బయలుదేరారు. అయ్యప్ప యాత్రకు సపోర్టుగా ఎన్ఎస్ గేట్ వరకు ఓబులేసు ముత్యాలు అక్కులప్ప గురుస్వామితోపాటు భవాని మాలతో నరసింహస్వామి వారు రామగిరి కి చేరుకుని శబరిమల యాత్రను కొనసాగించారు. పాదయాత్రను ప్రారంభించడానికి ముందు పేరూరులోని అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని పాదయాత్రను ప్రారంభించారు.

## సమ్మె నోటీసు అందజేసిన సమగ్ర శిక్ష ఉద్యోగులు



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు రెగ్యులైజేషన్ వేతనాల పెంపు తక్షణమే బకాయి వేతనాలు చెల్లించాలని తదితర సమస్యల పరిష్కారం కోరుతూ డిసెంబర్ 20 నుండి సమ్మెను నిర్వహించడం జరుగుతోంది. ఈ సమ్మెతో పాటు డిసెంబర్ 16 నుండి నిర్వహించే పెన్ డౌన్ కార్యక్రమానికి సంబంధించిన నోటీసును రామగిరి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులకి శనివారం అందజేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులైజేషన్ వేతన పెంపు బకాయి వేతనాలు తదితర సమస్యల పరిష్కారం కోరుతూ వివిధ ఆందోళన కార్యక్రమాలతో పాటు డిసెంబర్ 20 నుండి సమ్మె నిర్వహిస్తామని మీకు సమ్మె నోటీసు ఇచ్చారు.. డిసెంబర్ 16 నుండి ఉద్యోగులు పెన్ డౌన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఇందుమూలంగా మండల విద్యాశాఖ అధికారికి నోటీసును అందజేశారు.

## రైతులకు న్యాయం చేయండి



**- రేగాటిపల్లి గ్రామపంచాయతీ రైతుల ఆవేదన**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రేగాటిపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించిన సాగులో ఉన్న రైతులకు కాకుండా ఇతర వ్యక్తులకు ఇవ్వడం దారుణమని తెలుపుతూ, ఏళ్ల తరబడి ఉంటున్న రైతులకు మాత్రమే న్యాయం చేయాలని కోరుతూ రేగాటిపల్లి కి చెందిన చిలకం సూర్యనారాయణ రెడ్డి, శేఖర్, బిజెపి పట్టణ రూరల్ అధ్యక్షులు డిష్ రాజు, అరవింద రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుస్సా కృష్ణ నారాయణస్వామి యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు తహసిల్దార్ యుగేశ్వరి దేవికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పంచాయతీకి సంబంధించిన వందల ఎకరాల భూములు ఏళ్ల తరబడి సాగులో ఉన్న రైతులకు మాత్రమే అది వర్తిస్తుందని, అట్లు కాకుండా ఇతరులకు ఇవ్వడం సరైన పద్ధతి కాదని వారు తెలిపారు. భూ పంపిణీ విషయంలో విచారణ జరిపి అన్ని వర్గాల వారికి న్యాయం చేయవలసినదిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సయ్యద్ బాబయ్య, నబి రసూల్, సరితాళ దస్తగిరి, చింతా జగదీష్, లక్ష్మీనారాయణ, అశ్వత్థ నారాయణ, నాగరాజు, ఆదెప్ప, హరి, సూర్యనారాయణ, రామకృష్ణ, శ్రీనివాసులు, నారాయణస్వామి, సూరి, రాము, రవి తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక తనిఖీ చేసిన గ్రంథాలయ కార్యదర్శి



**చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో గల శాఖ గ్రంథాలయాన్ని శనివారం గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. రమ వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి సంబంధించిన పలు రికార్డులు పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయ పన్ను వసూలుకు కృషి చేయవల సిందిగా, అలాగే గ్రంథాలయంలోని పుస్తకాలను ర్యాకులలో వీలైనంత వరకు ప్రతి పుస్తకం పాఠకులకు కనిపించే విధంగా అమర్చి ఎక్కువ మంది పాఠకులు వచ్చేలా చూడాలి అని గ్రంథాలయాధికారికి సూచనలు చేసారు.అనంతరం గ్రంథాలయం యొక్క పనితీరును అందుబాటులో ఉన్న పుస్తకాలు సౌకర్యాలను గ్రంథాలయానికి వచ్చి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి జి. కృష్ణయ్య, నానిస్వామి, పాఠకులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో అంగన్వాడీల నిరసన

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :



న్యాయమైన కోరికలు నెరవేర్చాలని నల్ల బ్యాడ్జీలతో శనివారం మండల పరిధి లోని తహసిల్దార్ కార్యాల యం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ తమ న్యాయ మైన కోరికల ను ప్రభుత్వం నెరవే ర్చాలన్నారు. ఎంతో కాలంగా వెట్టిచాకిరి చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ, పనికి తగ్గ సమాన వేతనం కానీ, ఉద్యోగ భద్రత కానీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయ పరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరిం చాలని ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఎమ్మార్వో ఆఫీస్ వద్ద టెంటు వేసి నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో మండల వ్యాప్తంగా ఉన్న అంగ న్వాడీ, కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ ఎస్ఎస్సి మోడల్ పేపర్స్ పంపిణీ

తనకల్లు, మేజర్ న్యూస్ :



మండలంలోని కొక్కం టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి అభ్య సిస్తున్న 60 మంది విద్యార్థులకు యూటీఎఫ్ వారిచే తయారు చేయబ డిన మోడల్ పేపర్స్ పుస్తకా లను ఉపాధ్యాయులు మహబూబ్ బాషా , జిల్లా కార్యదర్శి తాహిర్ వలి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు సుభహానుల్లా అధ్యక్ష త వహించారు. వారు మాట్లాడుతూ గత సంవత్సరం ఈ మోడ ల్ పేపర్స్ నుంచి దాదా పు 80 శాతం ప్రశ్నలు పబ్లిక్ పరీక్షల్లో రావడం జరిగింది. విద్యార్థు లందరూ వీటిని చక్కగా సద్వినియోగం చేసుకోవాలని తెలి పారు. వక్తలు మాట్లా డుతూ 20 సంవత్స రాలు అనుభవం గల ప్రభుత్వ ఉపాధ్యా యులు ఈ ప్రశ్న పత్ర పుస్తకాలను తయారు చేయడం జరిగిందని, విద్యార్థులందరూ ఉపాధ్యాయుల సహకారంతో చక్కని ఫలితాలు సాధించి, గ్రామానికి మరియు పాఠశాలకు మంచి పేరు తేవాలని తెలియ జేశారు. ఈ కార్యక్ర మంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు ఆజం భాష, రాజారెడ్డి, బాబ్జాన్, ఉపాధ్యా యులు నాగమణి, సూర్య శేఖర్ రెడ్డి, రంగరాజు, ఆజాద్ గ్రామస్తులు పాల్గొ న్నారు.

## కల్వర్టు పనులను వేగవంతం చేయాలి

లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలోని



బయన్నపల్లి సమీపంలో గత మూడు సంవత్సరాలు క్రితం భారీ వర్షాలకు కల్వర్టు కొట్టుకు పోవడంతో బయన్నపల్లి, బసవనపల్లి, మామిడిమాకులపల్లి గ్రామా ల ప్రజలకు రాకపోకలకు తీవ్ర అంతం ాయంగా వుండేది. ఈ విషయం స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు స్పందించి కల్వర్టు పూర్తి చేయడానికి కావాల్సిన నిధులను మంజూరు చేయించారు. జరుగుతున్న కల్వర్టు పనులను వైఎస్సార్సీపీ నాయకుడు వేణురెడ్డితో పాటు జెడ్పిటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ నారాయణస్వామిలు శనివారం పరిశీలించారు. అయితే కల్వర్టు పనులు వేగవంతం చేయాలని, త్వరలోనే కల్వర్టు పూర్తి చేయాలని, ప్రజలకు వీలైనంత తొందరగా రాకపోకలకు అంతరాయం తొలగించాలని కంట్రాక్టర్లుకు సూచించారు.ఆ సమయంలో స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు శ్రీరామిరెడిడ, మైనార్టి సెల్ నాయకుడు ఇర్ఫాన్ వారి వెంట ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా రాజ్ కుమార్

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఎం ఎం పాల్యం గ్రామ నివాసి,హెచ్. డి. హల్లి మాజీ సర్పంచ్ రాజ్ కుమార్( ప్రింటింగ్ ప్రెస్ రాజన్న) ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనపై నమ్మకంతో సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించడం తో మరింత బాధ్యత పెరిగిందన్నారు. మడకశిర నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు అందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలను క్షేత్రస్థాయిలో ఎండగట్టి ప్రజలకు వివరిస్తానని ఆయన తెలిపారు.పార్టీ అధిష్టానం తనపై ఎంతో నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షులు పదవి బాధ్యతలను అప్పగించినందుకు పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి, జిల్లా అధ్యక్షులు సుధాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అగళి మండలంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెస్తానని రాజన్న తెలిపారు.



# రాష్ట్రానికి పూర్వ వైభవం చంద్రబాబుతోనే సాధ్యం : మాజీ మంత్రి పల్లె

నల్లమాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కు పూర్వ వైభవం, అభివృద్ధి చెందాలంటే అది కేవలం చంద్రబాబు తోనే సాధ్యమని పుట్టపర్తి నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో బాబు షూరిటి..భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి నిర్వ హించారు. ఈ సంద ర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లెకు ఘన స్వాగతం పలికారు. టౌన్ లోని మెయిన్ బజార్, పోలీస్ స్టేషన్ వెనక వీధిలో ఇంటింటికి తిరుగుతూ భవిష్య త్తుకు గ్యారెంటీ పథకా లను ప్రజలకు వివరిం చారు. అర్హులందరికీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే పథకాలు అందుతా యని అందుకుగాను అర్హులను ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసి బాబు షూరిటీ బాండ్లను వారికి అందించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పలు సమస్య లను పల్లె దృష్టికి తీసుకురాగా వాటిని తప్పక పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పల్లె మాట్లా డుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది చంద్రబాబు నాయుడు ముందు చూపు వల్లే అవుతుం దన్నారు. మహిళలు యువత దృష్టిలో ఉంచుకొని రూపొం దించిన మినీ మేనిఫె స్టోకి ప్రజల నుండి విశేష స్పందన లభి స్తుందని, స్వచ్ఛందంగా వారు వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారని ఈ



పథకాల పట్ల మహిళలు ఎంతగానో సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్ధ పాలన వల్లే రాష్ట్రానికి రావాల్సిన కంపెనీలు ఇతర రాష్ట్రాలకి తరలి వెళ్లిపోయారన్నారు. పోలవరం పూర్తి కాలేదని, అంగ న్వా డీలు రోడ్డు ఎక్కారని, ఇసుక దొరక్కుండా చేసి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా చేశాడన్నారు. నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి అని, ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీకు జీతాలు ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని తీసుకువ చ్చారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

## కళ్లకు గంతలు కట్టుకొని అంగన్వాడీల నిరసన

అగళి మేజర్ న్యూస్ : స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు శనివారం అంగన్వాడీలు కళ్ళకు గంతలు కట్టుకుని 5 వ రోజునిరసన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగాయూనియన్ నాయకు లు శ్రీదేవి మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రతిపక్ష హెూదాలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన మాట ప్రకారమే తాము డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ కంటే 1000 జీతం ఎక్కువ ఇస్తామని మాట ఇచ్చారని వాటిని నెరవేర్చలన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని మినీ అంగన్వాడీలను ప్రధాన అంగన్వాడీ లుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ మాట్లా డుతూ అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని,



రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు ఇవ్వాలని, అంగ న్వాడిలపట్ల రాజకీయ వేధింపులు ఆపాలని ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలని, పేస్ యాప్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలోవెంకమ్మ, జయమ్మ, రమామణి, శిల్ప, నరసమ్మ, భాగ్యమ్మ రంగమ్మ, రమాదేవి, అనిత లక్ష్మి శ్రీదేవి,సుధారాణి,లక్ష్మీ, మంజమ్మ,పుట్టతాయమ్మ అంగన్వాడి కార్యకర్తలు సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర్లను ఎస్టీ జాబితాలోకి చేర్చాలి

నల్లమాడ, మేజర్ న్యూస్ :



నల్లమాడ మండలం చారపల్లి పంచాయతీ చారుపల్లి, రెడ్డి వారిపల్లి, బడవాం డ్లపల్లి, పొలం వాండ్లపల్లి గ్రామాలలో వడ్డెర సంఘం నాయ కులు జిల్లా అధ్యక్షులు మల్లెల జయరాం పర్యటించారు. వడ్డెర లను చైతన్య పరుస్తూ రాబోయే ఎన్నికల్లో పుట్టపర్తి నియోజక వర్గంలో అధిక జనాభా గల వడ్డెర్లకు రాజకీ య పార్టీలు గుర్తించా లని, వడ్డెరలను ఎస్టి జాబితాలో చేర్చాలని, అలాగే రాజకీయ ప్రాధాన్యత కల్పించా లన్నారు. గ్రామాల పర్యటనలు చేస్తున్న మల్లెల జయరాం, ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు, పల్లపు జయ చంద్రమో హన్, జిల్లా యూత్ అధ్యక్షులు వడ్డే నాగార్జున, వడ్డేకిషోర్, నారాయణస్వామి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు..

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని దత్త గార్డెన్స్ నందు తలుపుల మండలం కొత్తపూల వాండ్లపల్లికి చెందిన ఈశ్వర య్య కుమా రుడు, ఎమ్మెల్యే కార్యా లయ స్టాఫ్ శ్రీనివాసు లు, భవానిల వివాహ వేడుకలో కదిరి శాసన సభ్యులు డాక్టర్ పి వి సిద్దారెడ్డి, డాక్టర్ ఉషారాణి దంపతులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దంపతులు నూతన వధూవరులను ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు వెంకట నారా యణ రెడ్డి, మధు సూదన్ రెడ్డి, సోమి రెడ్డి ,ఇతర నాయ కులు పాల్గొన్నారు.



## శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ :



మండల పరిధిలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీపాలపాటిదీన్ని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భ ముగా ఉద యం నుండి సాయంత్రం వరకు పూజలు నిర్వహించారు. ఆల యశుద్ధి, అభిషేకాలు, అర్చనలు, ఆకు పూజలు, ప్రత్యేక అలంకరణ తో పాటు దూప, దీప నైవేద్యాలు సమర్పించారు.వివిధ ప్రాంతాల నుండి భక్తాదులు తరలివచ్చి మొక్కుబడులు తీర్చు కున్నారు. అన్నదానం పలువరు దాతలు విరాళాలు అందిం చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న దానం నిర్వహించారు.

## చెవిలోపువ్వు..నోటికి రిబ్బన్లతో నిరసన

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : దశాబ్దాలుగా చాలి చాలని వేతనాలతో దుర్భర జీవితం అను భవిస్తూ అంగన్వాడీ కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న కార్య కర్తలు, సిబ్బంది న్యాయమైన కోరికలు తీర్చడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వహిస్తోందంటూ శనివారం చెవిలో పువ్వులు, నోటికి నల్ల రిబ్బన్లు ధరించి అంగన్వాడీ కార్య కర్తలు నిరసన వ్యక్తం చేశారు. గత ఐదు రోజులుగా తమ న్యాయమైన హక్కుల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహి స్తున్న ప్రభుత్వం స్పందించడం లేద న్నారు. అధికార బల ప్రయోగంతో కేంద్రా లను తెరవడం అమా నుష్యమైన చర్య అన్నారు. ప్రభుత్వం తక్షణమే తమ డిమాండ్లు హక్కుల సాధనకు స్పందించా లన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పెనుకొండ బాబా దర్గా ఉరుసు పోస్టర్ల ఆవిష్కరణ..

### – ముఖ్యఅతిథిగా నగర మేయర్ వసీం

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం 751 పెనుగొండ బాబా దర్గా ఉరుసు మహొత్సవానికి సంబంధించిన పోస్టర్లను నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం ఆవిష్కరించారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పెనుగొండ బాబా ఉరుసు మహొత్సవం ఈనెల 25న గంధం, 26న ఉరుసు మహొత్సవం నిర్వహించనున్న నేపథ్యంలో వాటికి సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పెనుగొండ బాబా దర్గా ఉరుసు మహొత్సవానికి దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన కుల మతాలకు అతీతంగా భక్తులు పాల్గొనడం ప్రత్యేకతగా చెప్పవచ్చని తెలిపారు. ఆయన ఉరుసు మహొత్సవానికి సంబంధించి పోస్టర్లను అనంతలో ఆవిష్కరించడం గర్వకారణమని కొనియాడారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా బాబా వరుస మహొత్సవం అత్యంత వైభవంగా కొనసాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సబ్జాద్ బాబా నగర మేయర్ ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, వైఎస్ఆర్సిపి జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు సైఫుల్ల బెగ్ తదితరులు పాల్గొన్నారు.



### అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డికి

# డీజీపీ గోల్డ్‌డిస్క్ అవార్డు

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డికి ప్రతిష్టాత్మకమైన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోల్డ్‌డిస్క్ ( డీ జీ పీ డిస్క్ అవార్డు) దక్కింది. శనివారం మంగళగిరిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర డిజిపి కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి ఆయనకు అవార్డును అందించారు. అనంతపురం రేంజ్ పరిధిలో 2022 సంవత్సరానికి సంబంధించి శాంతి భద్రతల పరిరక్షణ, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్, దిశా కేసుల్లో వేగంగా స్పందించి పరిష్కారం చూపడం, తదితర అంశాలకు సంబంధించి అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డి అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు రాష్ట్ర డిజిపి ప్రత్యేక గుర్తింపును సాధించుకున్నారు. దీంతో ఆయన సేవలకు గుర్తింపుగా పతకాన్ని అందజేశారు. అనంతపురం జిల్లాకు సంబంధించి రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డి, జిల్లా ఎస్పీ అన్బురాజన్‌లకు అవార్డులు దక్కించుకున్నారు.




# అంగన్‌వాడీలు జగన్ బాధితులు – కాలవ

డి హీరేహాల్, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీ టీచర్లు, అయాలపై కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నాడని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా అయిదు రోజులుగా డిమాండ్ల సాధన కోసం అంగన్ వాడీలు చేస్తున్న పోరాటానికి శనివారం ఉదయం ఆయన కనేకల్లులో సంఘీభావం ప్రకటించారు. అక్కడ వారి దీక్ష శిబిరానికి ఆ పార్టీ నాయకులతో వెళ్లారు. వారి పోరాటానికి ఆది నుంచి తెలుగుదేశం పార్టీ పూర్తి మద్దతు ప్రకటించిందన్నారు. రానున్న తెలుగుదేశం ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను తీరుస్తుందని భరోసా ఇచ్చారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుతో పాటు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు కూడా స్పష్టమైన హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. 2019లో ప్రతిపక్ష నాయకుడి హోదాలో జగన్మోహన్ రెడ్డి పక్క రాష్ట్రాల కంటే ఏపీలో అంగన్వాడీలకు మెరుగైన జీతాలు ఇస్తానని నమ్మబలికాడన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఇచ్చిన వేతనాలనే ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం ఇస్తోందన్నారు. నాలుగున్నరేళ్లు గడుస్తున్నా, అంగన్వాడి మినీ సెంటర్లను, మెయిన్ సెంటర్లుగా మార్చడానికి ఎందుకు శ్రద్ధ చూపలేదని కాలవ సూటిగా ప్రశ్నించారు. వారు అడుగుతున్న డిమాండ్లు సహేతుకమైనవి, న్యాయబద్ధమైనవి అని ఆయన అభిప్రాయపడ్డారు. వారు నిరసన తెలుపుతుంటే వైసిపి ప్రభుత్వం దుర్మార్గంగా సెంటర్ల తాళాలు పగలగొడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడిల సమస్యల్ని తీర్చడానికి చేతకాని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమానవీయంగా సెంటర్లను స్వాధీనం చేసుకోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. జగన్మోహన్ రెడ్డి దుష్టపాలనకు చరమ గీతం పాడటానికి అందరూ సిద్ధం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరో మూడు నెలల్లో తెలుగుదేశం ప్రభుత్వం వస్తుందని, అంగన్వాడిల సమస్యల్ని సానుకూలంగా పరిష్కారం చేయడానికి కృషి చేస్తామని కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాలెప్ప, క్లస్టర్ ఇంఛార్జి ఉప్పర ఆనంద రాజు,యూనిట్ ఇంఛార్జి చాంద్ తదితరులు పాల్గొన్నారు.



### వైసిపి నాయకులు మానప్ప ఆచారి పార్థివ దేహానికి

# నివాళులర్పించిన ప్రభుత్వ విప్ కాపు, కాపు భారతి



డి హీరేహల్, మేజర్ న్యూస్ : కణేకల్ మండలం బ్రహ్మసముద్రం గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మానప్ప ఆచారి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి, జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ కాపు భారతి బ్రహ్మసముద్రం గ్రామంలోని వారి స్వగృహంకు చేరుకొని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవున్ని ప్రార్థిస్తూ ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మానప్ప ఆచారి పార్టీ కోసం ఎంతో కృషి చేశారని, ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు మరియు బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మానప్ప ఆచారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి భరోసా ఇచ్చారు.

### కరాటే బెల్ట్ టెస్ట్ పరీక్షలో

# ఉత్తీర్ణులైన జైన్ స్కూల్ విద్యార్థులు

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : కదిరి పట్టణ సమీపం లోని బేరిపల్లి లో గల జైన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఈ రోజు యునై టెడ్ షోటో ఖాన్ కరాటే డో ఇండి యా ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే మాస్టర్ 5 డాన్ బ్లాక్ బెల్ట్ జిల్లా స్టైల్ ఛీఫ్ మాస్టర్ షాకిర్ ఆధ్వ ర్యంలో నిర్వహిం చారు. 79 మంది విద్యార్థు లు ఉత్తీర్ణులు కాగా, 48 విద్యార్థులు ఎల్లో బెల్ట్ ను,15 విద్యా ర్థులు ఆరంజ్ బెల్ట్ ను,7 విద్యార్థులు గ్రీన్ బెల్ట్ ను,3 విద్యార్థులు బ్లూ బెల్ట్ ను,4 విద్యార్థులు పర్పుల్ బెల్ట్ ను,1 విద్యార్థి బ్రౌన్ బెల్ట్ 2 అండ్ డాన్ ను,1 విద్యార్థి బ్రౌన్ బెల్ట్ 1స్ట్ డాన్ ను సాధించారు. విద్యార్థులకు ప్రధాన ఉపాధ్యాయురాలు జయగుప్త చేతుల మీదుగా బెల్ట్ ని ప్రశంశ పత్రాన్ని విద్యార్థులకు అందజేశారు.ఈ కా ర్యక్రమంలో జైన్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు జయగుప్త , జైన్ స్కూల్ చీఫ్ సాగర్, హై స్కూల్ కోఆర్డినేటర్ ఉమ మహేశ్వర, లోయర్ క్లాస్ కోఆర్డి నేటర్ జాఫర్,స్కూల్ ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.



జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు

### వసతి గృహాలలో మౌలిక సదుపాయాల కల్పనలో

# వైసీపీ ప్రభుత్వం విఫలం

### – జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని ప్రభుత్వ వసతి గృహాలలో మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందని, వైసిపి ప్రభుత్వం కనీసం నిర్వహణ నిధులు కూడా మంజూరు చేయడం లేదని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత విమర్శించారు. శనివారం నగరంలోని ఆదిమూర్తి నగర్ లో ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత సందర్శించి అక్కడి పరిస్థితులను వసతి గృహవిద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ వసతి గృహలలో విద్యార్థులకు ప్రతినెలా ఇవ్వవలసిన కాస్మోటిక్ చార్జీలు నెలల తరబడి ఇవ్వకపోవడంతో, తల్లిదండ్రులే తమ పిల్లలకు కావాల్సిన వస్తువులను బయట కొని తెచ్చి ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం చలి, తుఫాన్ తీవ్రత దృష్ట్యా వసతి గృహాల్లో విద్యార్థులు సీజనల్ వ్యాధులు బారిన పడకుండా ప్రతినెల రెండుసార్లు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డిమాండ్ చేశారు. బాలికల వసతి గృహ పరిసర ప్రాంతాలలో ఆకతాయిల ఆగడాలను అరికట్టేందుకు మహిళా పోలీసులతో ప్రత్యేక దృష్టి పెట్టించి వసతిగృహ ఆవరణలో సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు పాల్గొన్నారు.



# అంగన్వాడి వర్కర్ల సమ్మెకు తెలుగుదేశం, జనసేన మద్దతు

**-రాజారెడ్డి రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టిన జగన్ రెడ్డి**
**- మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేందర్ గౌడ్**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పక్క రాష్ట్రంలో కంటే మన రాష్ట్రంలో 1000 రూపాయలు అదనంగా ఇస్తానని జగన్ రెడ్డి పాదయాత్ర సమయంలో మాటే ఇచ్చారు. అధికారం చేపట్టిన తర్వాత కనీసం వేతనాలు ఇవ్వకుండా మా ప్రాణాలతో చెలగాటలాడుతున్నారని, అంగన్వాడి వర్కర్లు గత ఐదు రోజుల నుంచి సమ్మె చేస్తున్నారు. అందులో భాగంగానే గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్, పామిడి మండల కేంద్రం నందు అంగన్వాడీ టీచర్స్ మరియు ఆయాలు గత 5 రోజులు నుంచి చేపట్టిన నిరవదిక టీడీపీ, జనసేన శ్రేణులతో కలిసి శిబిరాన్ని సందర్శించి వారికి సంగిభావం తెలిపి మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతు గత టీడీపీ హయాంలో చంద్రబాబు గారు మీ సేవలు గుర్తించి ఇళ్ల పట్టాలు అందించారు. ఇస్తానని మాట తప్పి ఏ అధికారంలేని వాలెంటరీలు సచివాలయ సిబ్బంది చేత అంగన్వాడీ స్కూల్ తాళాలు పగలగొట్టడం చూస్తుంటే రాజా రెడ్డి రాజ్యాంగన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నాడని మండిపడ్డారు. అధికారం చేపట్టి నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్న అంగన్వాడీ ఉద్యోగస్తుల హామీ నెరవేర్చకుండా, ప్రజల కష్టాలు తీర్చకుండా రాష్ట్రంలో అరాచకపాలన సాగిస్తున్నాడని వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వారి న్యాయపరమైన డిమాండ్స్ అమలుపరచాలని పేర్కొన్నారు. మీ డిమాండ్స్ ను చంద్రబాబు సానుకూలంగా స్పందించరాని టీడీపీ అధికారం లోకి వస్తే ఆయన దృష్టికి మరోసారి డిమాండ్స్ తీసుకెళ్లి నెరవేరుస్తామని,జగన్ రెడ్డికి వచ్చే ఎన్నికలల్లో బుద్ధిచెపాలి, ఎందుకంటే గత నాలుగు సంవత్సరాల నుండి ఏ అధికారికి కూడా భద్రత లేకుండా కేవలం రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ఇస్తారు సారంగ వ్యవహరించడమే కాక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీధి రౌడీల వ్యవహరిస్తూ అధికారులపై చేయి చేసుకొని సంఘటనలు ఎన్నో ఉన్నాయి ఇలాంటి సైకో రెడ్డి మరల ముఖ్యమంత్రి అయితే రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లు శ్రీనివాసులు రెడ్డి, పట్టణ కన్వీనర్ రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాసులు, వడ్డే శివ, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ధనుంజయ, రూరల్ కన్వీనర్ ముసలి రెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు కొట్టం మాలిక్, ఎస్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి నల్లబొతుల శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా, మూడో వార్డు సూరి వడ్డే ఆనందు, వడ్డే సుదర్శన్, రాజేష్ నాయక్, రామాంజనేయులు నాయక్, ఎదురూరు భాస్కర్, హమాలీ గోపాల్, రమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దమ్మున్న నాయకుడు నారా లోకేష్

**- శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె పార్థసారథి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బికే పార్థసారథి మాట్లాడుతూ యువగళం పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి అవుతున్న సందర్భంగా అభినందనలు అని తెలిపారు. యువగళం జనగళంగా మారిందని, యువత కోసం, యువత భవిత కోసం ఈ పాదయాత్రను ప్రారంభించినప్పటికీ అన్ని వర్గాల ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందన్నారు. లోకేష్ సభలకు, సమావేశాలకు ప్రజలంతా స్వచ్ఛందంగా తరలివచ్చి మద్దతు పలికారు. ప్రజలంతా తమ సమస్యలను లోకేష్‌కు చెప్పుకున్నారు. లోకేష్ మాటలు వారికి భరోసానిచ్చాయి. నిరాశ, నిస్పృహలతో వున్న ఆంధ్రా ప్రజలకు లోకేష్ ఆశాకిరణంలా కనిపిస్తున్నారని తెలిపారు. నారా లోకేష్ పాదయాత్ర పెనుకొండ నియోజకవర్గములో గుట్టూరు వద్ద 700 కిలోమీటర్ల మైలురాయి చేరుకొన్న సందర్భంగా గోరంట్ల, మడకశిర ప్రాంతాల్లో నెలకొన్న తాగు, సాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి హంద్రీనీవా కాలువ నుండి ఎత్తిపోతల పథకం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతానికి ఇచ్చిన మాట నారా లోకేష్ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత తప్పకుండా నెరవేర్చుతారని తెలిపారు. నారా లోకేష్ పాదయాత్ర ముగింపు సభ విజయనగరం జిల్లా, నెల్లిమర్ల నియోజకవర్గం, భోగాపురం మండలము, పోలిపల్లి గ్రామములో నవంబర్ 20వ తేదిన జరుగుతుందని, ఈ కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## విజయ్ సాయిరెడ్డిని కలిసిన జెడ్పీటీసీ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం జెడ్పీటీసీ, వైసీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పాలే జయరామ్ నాయక్ విజయవాడ ప్రధాన పార్టీ కార్యాలయంలో ఎంపీ విజయసాయి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. పలు సమస్యల పై ఎంపీ విజయ్ సాయి రెడ్డి తో చర్చించిన పాలే జయరామ్ నాయక్, ఉమ్మడి అనంతపురం జిల్లా పలు సమస్యలపై చర్చించారు. రాయలసీమలో వచ్చే ఎన్నికలలో ఎస్టీ లకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలి, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థులను మార్పులు చేర్పులు చేస్తున్న తరుణంలో గిరిజనులకు కూడా పెనుకొండ,పుట్టపర్తి, కదిరి, వీటిలో ఏదో ఒక నియోజకవర్గంలో సీటు కేటాయించాలని కోరారు. రాష్ట్రం లో ఉండే జెడ్పీటీసీ లకు వేతనం పెంచాలి, వారి సమస్యలను పరిష్కరించాలి. జెడ్పీటీసీ లకు ప్రోటోకాల్ ఇవ్వాలని కోరారు. ప్రతి జిల్లా లో కేంద్రం లో గిరిజన భవనం కేటాయించాలి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో గిరిజనులు సంతోషంగా ఉన్నారు, రాబోయే 2024 ఎన్నికల్లో జగనన్న 175 నియోజకవర్గాలలో గెలవాలని గిరిజనుల కుల దేవత శ్రీ మారెమ్మ కు మరియు సేవలల్ బాయ్ దేవతలను ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల జెడ్పీటీసీ వైసీపీ రాష్ట్ర ఎస్టిసెల్ ప్రధాన కార్యదర్శి పాలే జయరామ్ నాయక్, వైసీపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

## గంపల రమణారెడ్డిని తెదేపాలోకి ఆహ్వానించిన బికె పార్థసారథి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మాజీ సింగల్ విండో అధ్యక్షులు గంపల వెంకట రమణారెడ్డిని తేదేపాలోకి చేరవల్సిందిగా సత్యసాయి జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి ఆహ్వానించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొనడానికి ఆయన కరావుపల్లి గ్రామంలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన గంపల వెంకటరమణారెడ్డి నివాసానికి వెల్లి పార్టీలో చేరవల్సిందిగా ఆయనను ఆహ్వానించారు. పార్టీలో చేరితే మీకు సముచిత స్థానం కల్పిస్తామని, తెలిపారు. త్వరలో తెలుగుదేశం అధికారంలోకి రానున్నదని పంచాయతీని, మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి మీ వంతు పాత్ర పోషించవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు కార్యదర్శి దేవా నరసింహప్ప, మండల కన్వీనర్ సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, మాజీ జడ్పిటిసి గోపాల్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి భాస్కర్ రెడ్డి, మైనార్టీ సెల్ యువనాయకుడు ఉమర్‌ఖాన్, తేదేపా సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి, ఈడిగ ప్రభాకర్, కన్నారెడ్డి, గిరిధర్ గౌడ్, రామ్మోహన్, సుబ్బారాయుడు, వేణుగోపాల్, రామాంజినేయ రెడ్డి, గంగిరెడ్డి, రామంజినేయ రెడ్డి, పాలసముద్రం మనోహర్, మాజీ సర్పంచ్ తిరుపాలు, వొడిగేపల్లి సర్పంచ్ నరసింహమూర్తి, నీలకంఠారెడ్డి, మణిశేఖర్‌రెడ్డి, వాల్మీకి సోమశేఖర్, శీనా, షన్ముఖ్‌తో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## కొనసాగుతున్న అంగన్వాడీ కార్యకర్తల దీక్ష



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని గత కొన్ని రోజులుగా అంగన్వాడి కార్యకర్తల నిరాహార దీక్ష ఐదు రోజుకు కొనసాగుతూ వచ్చింది. మండలంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడి కార్యకర్తలు దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటికీ మేము నిరాహారదీక్ష చేయబట్టి ఐదో రోజు అయినా కూడా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని, మేము న్యాయపరమైన హామీలనే అడుగుతున్నామని, మాకు ఇచ్చిన హామీలను నెరవేర్చమని అడుగుతున్నామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే న్యాయపరమైన మా సమస్యలు అన్నిటిని పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## టెండర్ ఫారముల విక్రయాలు..

**-డిపో మేనేజర్-సత్యనారాయణ**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్:** ఈనెల 16వ తేదీ ఉదయం 10:30 గంటల నుండి 27వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ధర్మవరం డిపో మేనేజర్ కార్యాలయంలో టెండర్ ఫారములు విక్రయించడం జరుగుతుందని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ టెండర్ ఫారం ధర 885 రూపాయలు ఉంటుందని, ఆ ఫారమును భర్తీ చేసిన తర్వాత ఈనెల 28వ తేదీ గురువారం జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం- పుట్టపర్తి నందు ఉదయం పదిన్నర గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల లోపు టెండర్ బాక్స్ నందు వేయవలెనని వారు తెలిపారు. తదుపరి మధ్యాహ్నం 3 గంటలకు టెండర్ బాక్స్ తెరవబడునని తెలిపారు. ఈ టెండర్ ఫార్ములకు ధర్మవరం డిపో నందు ఖాళీగా ఉండు వ్యాపారమునకు అనువైన దుకాణముల కొరకు ఔత్సాహికులైన వ్యాపారస్తుల నుండి టెండర్లను కోరుతున్నామని తెలిపారు. ఖాళీగా ఉన్న స్థలములలో టీ, కాఫీ అండ్ హార్డ్ డ్రింక్స్, స్టోర్ రూమ్, కంప్యూటర్ స్టిక్కర్ లైన్, అండ్ ఫ్లెక్సీ బ్యానర్స్, జిమ్ సెంటర్, డార్మెంటరీ వాటికి మంచి అనుకూలం ఉంటుందని తెలిపారు. కావున ఆసక్తిగల వ్యాపారస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నేడు బీసీల భరోసా బాట

**- రజక సాధికార సమితి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లాలోని పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించబడు రజక సాధికారత సమితి ఆధ్వర్యంలో రజకుల సమావేశాలను విజయవంతం చేయాలని రజక సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గుర్రపు శాల రామకృష్ణ, హిందూపూర్ పార్లమెంటు కన్వీనర్ మాల్యవంతం నారాయణస్వామి, గాండ్లపర్తి రాము, అనంతపురం వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరాములు అనంతపురంలోని ఆయన నివాసంలో కలిసి ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరు కావలసిందిగా వారు ఆహ్వాన పత్రికను అందజేశారు. స్పందించిన పరిటాల శ్రీరామ్ హాజరవుతున్నట్లు వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక, జిల్లా రజకుల సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన వైఎస్ఆర్సిపి నాయకులు



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో జరిగిన ఓ వివాహానికి శనివారం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ బొంబాయి మహేష్ నాయుడు హాజరై నూతన వధూవరులను యతీశ్వర్ రెడ్డి అపర్ణ దంపతులను వైఎస్ఆర్సిపి నాయకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ బొంబాయి బ్రదర్స్ వెంకట్ నాయుడు, ఎంపీటీసీ అవుకు రాజు, రామ్మోహనంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ విశ్రాంత

# ఉద్యోగుల జాతీయ దినోత్సవం

**-70ఏళ్లు నిండిన విశ్రాంత ఉద్యోగులకు సన్మానం**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో నేడు (ఆదివారం) 10 గంటలకు ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల జాతీయ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు కె. కిష్టప్ప, కార్యదర్శి ఎన్. వెంకటస్వామి, కోశాధికారి కె. చిన్న రాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్టిఓ డి నాగేంద్రబాబు, ఎస్బిఐ మేనేజర్ కె. సుధాకర్, బజార్ బ్రాంచ్ మేనేజర్ వీరేంద్రనాథ్ హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తొలుత విశ్రాంత ఉద్యోగుల పతాక ఆవిష్కరణ, అనంతరం సర్వసభ్య సమావేశం, తదుపరి 70 ఏళ్లు నిండిన విశ్రాంత ఉద్యోగులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని అసోసియేషన్ అధ్యక్షులు కె. కిష్టప్ప పిలుపునిచ్చారు.

# సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

నల్లమాడ ,మేజర్ న్యూస్ :



ప్రభుత్వం నియంతగా వ్యవ హరించి ఏకప క్షంగా ఉన్నతాధికారుల చేత అంగన్వాడి సెంట ర్లను తాళాలు పగల గొట్టి సెంటర్లను సమస్య కాదని కార్యకర్తలు పేర్కొన్నారు. సమ్మె కార్యక్ర మంలో భాగంగా నల్లమాడలో అంగ న్వాడి కార్యకర్త లు ఐదవ రోజు నిరస న వ్యక్తం చేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసమే సమ్మెకు పిలుపు నిచ్చి ప్రభు త్వం స్పందించిన పక్షం లోనే సమ్మెబాట పట్టడం జరుగుతుం దన్నారు. అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు ఏఐటీయూసీ సిఐటి నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా నే నాయ కులు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఎన్నో ఏళ్లుగా అంగ న్వాడి వర్కర్లపై ఎట్టి చాకిరీ ప్రభుత్వం చేయిస్తుందని పేర్కొన్నారు. జీవో ప్రకారం 26 వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా అది ఇవ్వ కుండా మానసికంగా వేధిస్తూ విధి నిర్వ హణలో ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు. సమ్మెలో భాగంగా ఎమ్మెల్సీ షేక్ బాబ్జి మృతికి శ్రద్ధాంజలి ఘటించారు. నల్లమాడ మండలంలో తహసీల్దార్ ఎంపీడీఓ ఆఫీస్ ముందు ధర్నా, అనంతరం సిఐకు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో అమడగూరు, ఒడిసి, నల్లమాడ మండలాల్లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, గోవిందు,అంగన్వాడీ లీడర్స్ రంగమ్మ, పద్మావతి, లక్ష్మీదేవి, సుజాత, అరుణ, కమలమ్మ, కమలమ్మ, ఆశీర్వాదమ్మ, మణిమాల, ఆదిలక్ష్మి, వరలక్ష్మి, కిష్టమ్మ, సరళ, అశ్వని,, తులసి, పద్మావతి, విజయమ్మ, స్వర్ణ, తులసి,హెల్పర్స్ చెన్నమ్మ, సుశీల శ్యామల, అంగన్వాడీ కార్మికులు అందరూ పాల్గొన్నారు.

## 10 మంది పేకాటరాయుళ్లు అరెస్టు...

### - రూ. 53,160/- నగదు, 5 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం రూరల్ ఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసులు ఎం. కొత్తపల్లి అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న 10 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. వీరి నుండీ రూ. 53,160/- నగదు, 5 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.



## స్ప్రింక్లర్ల దొంగలు ఇద్దరు అరెస్టు - 46 స్ప్రింక్లర్ పైపులు స్వాధీనం

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :

జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు రైతులకు సంబంధించిన స్ప్రింక్లర్లు దొంగలించిన ఇద్దర్ని కూడేరు పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుండీ 46 స్ప్రింక్లర్ పైపులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కూడేరు ఎస్సై సత్యనారాయణ, పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారు.



## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలో మున్సిపల్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తల సమ్మె కొనసాగుతోంది. శనివారం సిఐటియు నాయకులు, అంగ న్వాడి యూనియన్ హెల్పర్స్ నాయకు రాలు తాసిల్దార్ కార్యా లయానికి చేరుకొని తహసిల్దార్ సునీత కు వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భం గా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జిఎల్ నరసింహులు మాట్లా డుతూ రాష్ట్ర వ్యాప్తం గా అంగన్వాడి కార్యక ర్తలు సమ్మెను కొనసాగి స్తున్నారని, అయితే గత రెండు రోజుల నుంచి అధికారులు అంగన్వాడీ కార్యాల యాలను స్వాధీనం చేసుకోవడానికి ప్రయ త్నిస్తున్నారన్నారు. చాలా చోట్ల సచివా లయ ఉద్యోగులు, రెవెన్యూ ఉద్యోగులు, వివోఏ లను చేశారని, రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుంటు రని చెబుతున్నారని ఇదే విషయమై తహ సిల్దార్ ను అడిగితే మాకు ఇంకా అలాంటి ఆదేశాలు రాలేదని చెప్పారన్నారు. సెంటర్ల తాళాలు పగుల గొడుతున్నారని, చట్ట పరంగా సెంటర్ల లో రికార్డులు పోయినా, సరుకులు లేకపోయినా పగుల కొట్టిన అధికారులపై కేసులు పెడతామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి అంగన్వాడీల సమస్యలను పరిష్క రించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర స్థాయిలో రెండు దబాలు చర్చలు జరిపారని, అయినా కూడా పరిష్కారానికి చొరవ చూపకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో నాయ కులు బడా సుబ్బారెడ్డి, బాబ్జాన్ జిల్లా అధ్యక్షురాలు మా బున్నీసా, అంగన్వాడి నాయకు రాలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొ న్నారు.



# నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశవ్యాప్తంగా సంక్షేమ పథకాలు

### - కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్



మడకశిర మేజర్ న్యూస్ : ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశావ్యాప్తంగా విరివిగా సంక్షేమ పథకాలు అమలు పరస్తున్నారని కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం మడకశిర మండలం బుళ్లసముద్రం గ్రామం లో వికసిత్ భారత్ ప్రచార కార్యక్రమాన్ని నోడల్ ఆఫీసర్ సోనిబాయి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామీణ ప్రాంతాలకు అందుతున్న సంక్షేమ పథకాలను టీవీ ప్రసార మాధ్యమం ద్వారా ప్రజలకు వివరించారు. దారిద్ర్యరేఖకు దిగువ వున్న కుటుంబాలకు ఉజ్వల పథకం కింద ఉచితంగా గ్యాస్ కలెక్షన్ కింద 40 మందికి గ్యాస్ కనెక్షన్ మంజూరు చేసినట్లు తెలిపారు. అంత్యోదయ అన్న యోజన పథకం కింద గ్రామపంచాయతీలోని అన్ని కుటుంబాలకు ప్రతి నెల ఒక మనిషి కి 5 కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణి చేస్తున్నా మన్నారు. అదే విధంగా తొలిసారిగా గర్భిణీ స్త్రీలకు పంచాయతీలో వుంటున్న 80 మందికి ఆరువేల రూపాయలు , రెండవ విడత కింద 150 మందికి కూడా 6 వేలు చొప్పున నిధులు మంజూరైనట్లు తెలిపారు. గ్రామపంచాయతీల అభివృద్ధి కి కేంద్ర ప్రభుత్వం నుంచి 14,15 ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి పంచాయతీ లు అభివృద్ధి లేకుండా నిర్వీర్యం చేసిందని కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ చంద్రశేఖర్ తెలిపారు. గ్రామపంచాయతీలోని 4 అంగన్వాడీ సెంట ర్లలో ప్రతినెల గర్భవతులు , బాలింతలు ,పిల్లలకు పౌష్టికాహారం అందిస్తుందన్నారు. 6.గ్రామపంచాయతీలోని పాఠశాలలకు సర్వ శిక్ష అభియాన్ నుంచి పాఠశాల మరమ్మత్తులు ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలోని రైతులకూడా ప్రతి ఏటా కిసాన్ సన్మానిది కింద 1200 లబ్ధిదారులకు 2,60 కోట్లు వారి ఖాతాలోకి జమ చేసినట్లుతెలిపారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా 55 గృహాలు మంజూరు కాగా వాటి నిర్మాణం చురుకుగా సాగుతున్నట్లు వివరించారు. సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా పంచాయతీ లో 250 మంది లబ్ధిదారులు ప్రతి నెల పొదుపు కింద బ్యాంక్ ఖాతాలోకి కొంత మొత్తాన్ని జమ చేస్తున్నారన్నారు. ఆ నిధులు వారి పెళ్లిళ్ల సమయానికి ఇవనున్నట్లు తెలవారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ పంచాయతీకి 3 కోట్లు నిధులను వెచ్చించడం జరిగిందన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం 5 లక్షలు నుంచి 10 లక్షలు పెంచారు. కరోనా వ్యాక్సిన్ బూస్టర్ దోస్ 90 శాతం ఎంతమందికి గ్రామపంచాయతీలో వ్యాక్సినేషన్ చేశారన్నారు. కరోనా సమయంలో గ్రామ పంచాయతీల 4 నలుగురు మరణించగా వారికి ప్రభుత్వం ఎక్స్ గ్రేసీయా అందించిందని తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు కేఆర్వి గుప్తా , జిల్లా టీచర్ సెల్ కన్వీనర్ లక్ష్మీనారాయణ, పురుషోత్తం , కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి చిదానంద నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు , ఎస్సీ మోర్చా మండలాధ్యక్షుడు మఠం లక్ష్మీనారాయణ , కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు నారాయణప్ప ,జిల్లా కార్యవర్గ సభ్యులు లింకప్ప , హనుమంతు , నారాయణ , పెన్నప్ప, రవీంద్ర ,రాజన్న, మహిళా మోర్చా నాయకులు కవిత ,గంగమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీఅయ్యప్ప బ్రహ్మరథోత్సవాలు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి సమీపాన ఉన్న ఎం. కొత్తపల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి, బ్రహ్మరథోత్సవాలు శనివారం నుండి వైభవంగా ప్రారంభిం చినట్లు ఆలయ సంకల్పకులు పచ్చర్ల అంజనేయు నాయు డు తెలిపారు. శని వారం 16 నుంచి 25 వరకు రోజువారి బ్రహ్మోత్సవాలు నిర్వ హిస్తున్నట్లు ఆయన తెలిపారు. మొదటి రోజు మాల ధరించిన అయ్యప్పలు, బైక్ ర్యాలీ నిర్వహించి బ్రహ్మోత్సవాల గురించి, భక్తాదులకు తెలియజేశారు. మాల ధరించిన అయ్యప్ప లకు రోజు అన్నదానం (దాతల సహకారంతో బిక్ష) ఏర్పాటు చేస్తు న్నట్లు చెప్పారు. కార్తీక మాసం మొదలు జన వరి 16 వరకు నిత్య ము అయ్యప్ప స్వాములకు, అన్నదానం ఏర్పాటు చేయడం దాతల సహకారం గొప్పదని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా ఉచిత సామూహిక వివాహాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఉచిత వివాహాలు 2024 ఫిబ్రవరి 24న తేదీ నుండి మాఘమా సంలో వివాహాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జోగి, శ్రీదేవి ఫౌండేషన్ ద్వారా, తాళిబొట్లు, నూతన వస్త్రాలు ఉచితంగా అందిస్తారని తెలిపారు. మండలంలోని నిరుపే దలు ఈ ఉచిత వివా హాలను సద్వినియోగం చేసుకోవాల ని కోరారు. ఈనెల 16 నుండి 25 వరకు జరిగే శ్రీ అయ్య ప్ప స్వామి బ్రహ్మోత్స వాల్లో భక్తాదులు పాల్గొనాలని ఆయన తెలిపారు.



## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలధారుల అగ్నిగుండ ప్రవేశం

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : నియమ నిష్టలు, భక్తిశ్రద్ధలతో వందలాది అయ్యప్ప మాలదారులు శనివా రం ముక్తకంఠముతో అయ్యప్ప శరణు ఘోషల మధ్య స్థానిక సొసైటీ ఆవరణలో ఏర్పాటు చేసిన అగ్ని గుండంలో అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. స్థానిక సొసైటీ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చలువ పందిర్ల మధ్య అయ్యప్ప స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఉదయం నుంచి భక్తులు, అయ్యప్ప మాలధారులు, గురు స్వాముల ఆధ్వ ర్యంలో హెూమాలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు, భక్తి గీతాల ఆలాపన నిర్వహిం చారు. భక్తులకు ప్రసా దాలు వితరణ చేశారు. సాయంకాలం మండల వ్యాప్తంగా గల వంద లాది అయ్యప్ప మాల దారులు, గురు స్వామి బ్రహ్మచారి ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున అయ్యప్ప శరణు ఘోష చేస్తూ అగ్ని గుండ ప్రవేశాలను నియమ నిష్టలతో నిర్వహించారు.ఈ అగ్నిగుండ ప్రవేశాన్ని చూడడానికి వంద లాదిగా భక్తులు తరలి వచ్చారు. ప్రతి ఏటా అయ్యప్ప మాల ధార ణ సమయంలో మండ ల వ్యాప్తంగా గల అయ్యప్ప మాల ధారులు అదృష్ట మేరకు వారి వారి గ్రామాలలో అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమాన్ని నిర్వ హించడం జరుగు తుంద న్నారు. అందులో భాగం గానే మండల కేంద్రంలో మండల వ్యాప్తంగా గల అయ్య ప్ప మాలదారుల కోరిక మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు.



## పాముల కలకలం..

### - ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

తనకల్లు, మేజర్ న్యూస్ :

మండల పరిధిలోని రత్నేనాయక్ తాండ ఎంపియుపి స్కూల్ లో పాములు నిత్యం కని పిస్తుండడంతో విద్యా ర్థులు ఆందోళన చెందు తున్నారు. శనివారం 6 అడుగుల పాము స్కూల్ రూమ్ లోకి వెళుతుండగా విద్యార్థి గమనించి గట్టిగా కేకలు వేయడంతో అక్కడున్న విద్యార్థులు ఉపాధ్యాయులు అప్ర మత్తమై గ్రామస్తులు పిలిచి పామును చంపడం జరిగింది. ఈ సందర్భంగా విద్యా ర్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పాము లు రావడానికి స్కూల్ పక్కనే గల చెట్లు, పాత భవనాలు ఉండ డడం,పాఠశాల ఆవర ణంలో నుండి ఏకంగా క్లాస్ రూమ్ లోకి వస్తుం డడంతో విద్యార్థులు ఆందోళన చెందుతు న్నారు. ఈ విషయంపై ఉన్నది అధికారులు స్పందించి అక్కడ గల చెట్లు, పాత భవనా లను తొలగిస్తే పాము లు నుండి రక్షణ కలు గుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతు న్నారు. విద్యార్థులకు పాము కాటు వేస్తే ఎవరు బాధ్యులని, జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి పాత భవనాలను తొలగించాలని డిమాం డ్ చేశారు.



## గ్రామ స్వరాజ్యమే ధ్యేయం..

### – వికసిత్ భారత్ సంకల్పయాత్ర

తాడిపత్రి మేజర్ న్యూస్ :గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా గ్రామాలు నగరాలకు పట్టుకొమ్మలు అని ఊరు చింతల, ఆలూరు గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్రలో శనివారం బిజెపి తాడిపత్రి రూరల్ ప్రెసిడెంట్ రాంబాబు అన్నారు. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో మహిళ లు, రైతులు బడుగు బలహీన వర్గాలకు చెందిన పేదల అభివృద్ధికి ప్రధాన నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని తెలిపా రు. దేశ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన, పనికి ఆహార పథకం, పీఎం కిసాన్ సమ్ నిధి, విశ్వకర్మ యోజన, ఇలా దాదాపు 700 రకాల సంక్షేమ పథకాలు నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టడం జరిగిందని గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమా నికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగం రెడ్డి అంకల్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సింగరి లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు అమర్నాథ్, గ్రామసర్పంచులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయస్వామి గ్రామోత్సవం



అనంతపురం, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో దత్తాత్రేయ దేవాలయంలో ఉన్నటువంటి ఆంజనేయ స్వామి మాల ధరించిన వారు శనివారం బీమా స్వామి ఆధ్వర్యంలో గ్రామ ఉత్సవం నిర్వహించారు. ఆంజనేయ స్వామి మాల ధరించిన వారు మాట్లాడుతూ ఈ గ్రామోత్సవం గత కొన్ని సంవత్సరాల నుండి శ్రీ కార్య సిద్ధి ఆంజనేయ స్వామి గ్రామోత్సవం భక్తుల కొరకు గ్రామంలో పురవీధుల్లో దీపారాధన చేసుకుంటూ ఊరేగించేదాన్ని గ్రామోత్సవంగా పిలువబడుతుంది. ఈ గ్రామోత్సవంలో ఎంతోమంది భక్తాదులు గతంలో కోరిన కోరికను తీరుతున్నాయని సంతోషం వ్యక్తం చేస్తారు. జిబిలక్ రోజు చెక్కభజన బృందం వారు చేసిన భజన గీతాలు భక్తులను ఆకట్టుకున్నాయని పట్టాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల ధరించిన వారు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాప్తాడు ఎస్సైగా మునీర్ అహ్మద్ బాధ్యతల స్వీకరణ



రాప్తాడు, మేజర్ న్యూస్ : రాప్తాడు మండలం ఇన్చార్జి ఎస్సైగా ఎస్ మునీర్ అహ్మద్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఈ వై ఆంజనేయులు బొమ్మనహళ్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీగా వెళ్లారు. మండలంలో శాంతిభద్ర తలకు ఎలాంటి వివాదం కలగకుండా గట్టి బందోబస్తు చర్యలు తీసుకుంటామని, ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధానంగా ఉంటూ మెరుగైన సేవలు అందిస్తామని ఎస్సై ఎస్ మునిర్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక సిబ్బంది స్వాగతం పలికారు.

## కెపిదొడ్డి గ్రామంలో 'వికసిత్ భారత్ సంకల్పయాత్ర'




డి హిరేహల్, మేజర్ న్యూస్ : గుమ్మగట్ట మండలం కెపి దొడ్డి గ్రామ పంచాయతీలో జరిగినటువంటి వికసిత్ భారత్ సంకల్పయాత్ర లో భాగంగా జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు దేశ ప్రధాని గౌరవనీయులు నరేంద్ర మోడీ దేశమంతటా అన్ని వర్గాలకు ప్రవేశ పెడుతున్నటువంటి పథకాలను వివరిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొలంలో రైతులు ఎరువు మందులను పిచికారి చేయుటకు డ్రోన్ ఏ పద్ధతిలో ఉపయోగించాలా అనేటువంటి ప్రయోగాన్ని కూడా నిర్వహించడం జరిగింది. అలాగే పిఎం ఉజ్వల్ పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా సెక్రెటరీ నాని, జాతీయ ప్రశిక్షనా అభాయాన్ జిల్లా కన్వీనర్ ఎన్‌సి శ్రీనివాస్, సీనియర్ కార్యకర్త ఆత్మనంద, మహిళా మోర్చా విభాగం నుండి హరిత మొదలగువారు పాల్గొనడం జరిగింది.

# అంగన్వాడీ వర్కర్ల వినూత్న నిరసన..

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలో శనివారం మున్సిపాలిటి కార్యాలయం ముందు అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం సమ్మెలో భాగంగా వంటా వార్పు చేసి నిరసన తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటి ఇవ్వాలని, గత ఆరు నెలల నుండి పెండింగ్లో పెట్టిన సెంటర్ అద్దెలు, టిఏ బిల్లులు తక్షణం చెల్లించాలని, ఆయాల ప్రమోషన్లకు వయోపరిమితి 50సంవత్సరాలకు పెంచి, రాజకీయ జోక్యాన్ని నివారించాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు, ప్రమోషన్లు కల్పించాలని, ఫేస్ రికగ్నైజేషన్ యాప్ రద్దు చేయాలని, సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, బీమా అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించి, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత నాలుగు సంవత్సరాలుగా



ప్రభుత్వానికి మొరపెట్టుకున్న ఏ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేసిన చర్చల పేరుతో కాలయాపన తప్ప సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని నిధి లేని పరిస్థితుల్లో అంగన్వాడి కార్మికులు నిరవదిక సమ్మెలోకి వెళ్లడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు ప్రభుత్వం అండగా నిలవాలి

### – సిఐటియు జిల్లా కార్యదర్శి ఈఎస్ వెంకటేశ్

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఎన్నికల హామీలలో మాట తిప్పం మడం తిప్పమని డొల్ల కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చి నేడు అంగన్వాడీలకే ఇచ్చిన హామీని అయిదు సంవత్సరాలైనా కూడా నెరవేర్చకపోవడంతో అంగన్వాడీ కార్మికులు న్యాయపరమైన డిమాండ్ల సాధనకై నేడు రోడ్ల ఎక్కారని ఇప్పటికైనా ప్రభుత్వం అంగనవాడి వర్కర్లకు అండగా నిలవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దర్ కార్యాలయంలో అంగన్వాడి కార్మికులు చేస్తున్న ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్దన్న పాల్గొన్నారు. ముందుగా శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన టిడిపి ఎమ్మెల్సీ షేక్ సబ్జి చిత్రపటానికి సిఐటియు నాయ కులు, అంగన్వాడి వర్కర్స్ పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ నివాళులర్పించారు. అనంతరం సిఐటియు నాయ



కులు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు గత ఐదు రోజుల నుంచి సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చకుండా నిమ్మకు నీరెత్తినట్ల ప్రవర్తిస్తోందని అంగన్వాడీ కార్మికులు చంటి పిల్లలను వేసుకొని కుటుంబాలను వదిలి రోడ్డెక్కినా కూడా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని, ప్రభుత్వం దీనికి పరిహారం తప్పదని పేర్కొన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెకు స్పందించకుం టే ఉద్యమం ఉధృతం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిఐటియు నాయకులు బెస్త క్రిష్టప్ప కుమ్మరి కిష్టప్ప అంగన్వాడి కార్మికులు పాల్గొన్నారు.

## దళితుల ఇళ్ల స్థలాలను అడ్డుకుంటున్న

# వైసీపీ నాయకులపై కోర్టు ధిక్కరణ కేసులు వేస్తాం

### -ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీఅర్ దాస్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రభుత్వం దళితులకు ఇచ్చిన ఇళ్లస్థలాలలో నిర్మాణాలు జరగకుండా అడ్డుకుంటున్న వైసిపి నాయకులు, ఇందుకు సహకరిస్తున్న అధికారులపై కోర్టు ధిక్కరణ కేసులు వేస్తామని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీఅర్ దాస్ హెచ్చరించారు. అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామపంచాయతీలోని సర్వే నెంబర్ 41,41–3,41– 3బి లో 2010లో దాదాపు 279 మంది దళిత నాయకులకు, దళితులకు అప్పటి జిల్లా కలెక్టర్ ఇళ్ల పట్టాలు కేటాయించగా, ప్రస్తుతం ఆ భూమిలో దళితులు ఇళ్ల స్థలాల్లో గుడిసెలు వేసుకోకుండా కొందరు వైసిపి నాయకులు అధికారులు, పోలీసులు ద్వారా అడ్డుకొని, దళితుల ం ఇచ్చిన ఇళ్ల స్థలాలను ఆక్రమించుకోవాలని చూస్తున్నారు. దీంతో ఎంఆర్పిఎస్ నాయకులు దాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు శనివారం అక్కడే స్థలం వద్ద కూర్చుని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్ మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పోరాటంలో లాటి దెబ్బలు తిట్టి, జైలుకు వెళ్లిన దాదాపు 279 మంది దళిత నాయకులకు 2010 లోఅప్పటి జిల్లా కలెక్టర్ ఇళ్ల పట్టాలు మంజూరు చేయగా , ఆ తర్వాత ఆర్డిటి వారు సొంత ఇల్లు నిర్మాణానికి బడ్జెట్ సమస్యతో ఆలస్యం అయిందని, ప్రస్తుతం ఆర్డిటి సంస్థ ముందుకు రావడంతో, దళితులు ఆ స్థలంలో




బండలు నాటుకునేందుకు ప్రయత్నించగా కొందరు వైసిపి నాయకులు లింగమయ్య, మాదన్న, తదితరులు పదేపదే దళితులకు ఇచ్చిన స్థలాల్లో వచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కేసు కోర్టులో ఉన్నప్పటికీ అత్యుత్సాహం చూపుతూన్నారని, దళితులకు సొంత ఇంటి స్థలం కూడా లేకుండా మానసిక క్షోభకు గురిచేస్తున్న వైసీపీ నాయకులపై ఎంతవరకైనా పోరాటం చేసి దళితుల ఇళ్ల స్థలాలను సాధించుకుంటామని బిసిఆర్ దాస్ హెచ్చరించారు. ఈ ధర్నాలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఓబుల్ పతి, రాయుడు, తోపాటు అధిక సంఖ్యలో దళితులు పాల్గొన్నారు.